



# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 07-07-2023 | VIJAYABHANU DAILY ✶ VISAKHAPATNAM | సంపుటి : 47 సంచిక : 235 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తులు ఖరారు



అమరావతి, (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హైకోర్టులకు కొత్త జడ్జీలను సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. ఈ మేరకు ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ధీరజ్ సింగ్ ఠాకూర్, తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా అలోక్ ఆరాధేలను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని కొలీజియం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత హైకోర్టు సీజే జస్టిస్ పీకే మిశ్రా మే నెలలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులు కానున్నారు. ఈ క్రమంలో బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌ను ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధేను తెలంగాణ హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా నియమించాలని కొలీజియం సూచించింది. 2013లో జమ్మూ-కాశ్మీర్ హైకోర్టు కు న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ ధీరజ్ సింగ్... 2022 నుంచి బాంబే హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. గత సంవత్సరం ఈయనను మణిపూర్ హైకోర్టుకు కొలీజియం సిఫార్సు చేసింది. కానీ కేంద్ర ప్రభుత్వం తేల్చకపోవడంతో దానిని రద్దు చేశారు.

మధ్యప్రదేశ్‌కు చెందిన జస్టిస్ అలోక్ 2009 డిసెంబరులో అదే రాష్ట్ర హైకోర్టుకు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2018 నుంచి కర్ణాటక హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. తెలంగాణ, ఏపీలతో సహా.. 7 రాష్ట్రాల హైకోర్టులకు కొత్త చీఫ్ జస్టిస్‌లు రానున్నారు.

## గట్టి సంకల్పంతో
# ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి



అమరావతి, (విజయభాను న్యూస్) : గృహ నిర్మాణ శాఖపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం సమీక్ష చేపట్టారు. జగనన్న కాలనీల నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. ఈ సమావేశానికి మంత్రి జోగి రమేష్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఇళ్ల నిర్మాణం ప్రగతిపై అధికారులు వివరాలు అందించారు. ఇప్పటివరకూ 4,24,220 ఇళ్లు పూర్తయ్యా యని, ఆగస్టు 1 నాటికి 5 లక్షల ఇళ్లు పూర్తవుతాయని అధికారులు వెల్లడించారు.

సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ కోర్టు కేసులు కారణంగా ఇళ్లస్థలాలు పంపిణీ నిలిచిపోయిన చోట ప్రత్యామ్నాయ భూముల సేకరణపై దృష్టి పెట్టాలి విశాఖలో ఇళ్ల నిర్మాణం నిర్దేశిత సమయంలోగా పూర్తికావాలి డిసెంబరులోగా విశాఖలో ఇళ్లు పూర్తిచేయడానికి తగిన కార్యచరణ రూపొందించాలి కొత్తగా ఇళ్లకోసం దరఖాస్తు చేసుకున్నవారికి పట్టాలు ఇచ్చేందుకు భూములను సేకరించాలి. సీఆర్డీఏ పరిధిలో పేదలకు ఇళ్లు రానివ్వకూడదని నిరంతరం అడ్డంకులు సృష్టిస్తున్నారు. పేదవాళ్ల కడుపు కొట్టడానికి అందరూ ఏకం అవుతున్నారు. పేదలకు ఇళ్లు రాకూడదన్నది వారి ఆలోచన గట్టి సంకల్పంతో ఇళ్ల నిర్మాణం పూర్తిచేయాలి దీనికోసం న్యాయపరమైన చర్యలన్నీ తీసుకోవాలి

## చంద్రయాన్ 3 ప్రయోగంకు
# రంగం సిద్ధం

**ఈ నెల 14 న షార్ నుండి ప్రయోగం**

**జి ఎస్ ఎల్ వి మార్క్ -3 రాకెట్ ద్వారా చంద్రయాన్ ఉపగ్రహ ప్రయోగం**



సూళ్లూరుపేట(తిరుపతి), (విజయభాను న్యూస్) : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరోసారి ప్రతిష్టాత్మకమైన చంద్రయాన్ ప్రయోగానికి సిద్ధం అయ్యింది. జూలై నెల 14న చంద్రయాన్ -3 ఉపగ్రహ ప్రయోగానికి అన్ని ఏర్పాట్లను శాస్త్రవేత్తలు సిద్ధం చేశారు. గత వైఫల్యాలను సరిచేసి సరికొత్త సాంకేతిక పరికరాలతో తిరుపతి జిల్లాలోని శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుండి చంద్రయాన్ ప్రయోగం జరపనుంది. సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుండి ఇస్రో ఎల్వీఎం మార్క్-3 రాకెట్ ద్వారా చంద్రయాన్ -3 ఉపగ్రహ ప్రయోగానికి సర్వం సిద్ధం చేసింది. శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుండి మధ్యాహ్నం 2 గంటల 35 నిమిషాలకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉంటే ఈ ప్రయోగం జరుగుతుంది. చంద్రునిపై దాగి ఉన్న రహస్యాలను సాధించడానికి ప్రధానముగా ఈ ప్రయోగాన్ని ఇస్రో నిర్వహిస్తుంది. చంద్రునిపై ఎలాంటి

తరువాయి 2లో..

## ముందస్తు ఎన్నికలకు
# వెళ్లే ప్రసక్తి లేదు



తాడేపల్లి, (విజయభాను న్యూస్) : ఏపీలో ముందస్తు ఎన్నికలపై ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ముందస్తు ఎన్నికలకు వెళ్లే ప్రసక్తి లేదని సజ్జల స్పష్టం చేశారు. ముందస్తు ఎన్నికలకు వెళ్లాల్సిన అవసరం మాకు లేదు అని

తరువాయి 2లో..

# నాకిచ్చిన బాధ్యతలు నిబద్ధతతో పని చేస్తా

### జేపీ నడ్డాతో దగ్గుబాటి పురందేశ్వరి భేటీ..

### బీజేపీ అధ్యక్షురాలి హోదాలో తొలిసారి!




ఢిల్లీ : భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డాతో ఆంధ్రప్రదేశ్ నూతన బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి భేటీ అయ్యారు. ఈ మేరకు గురువారం ఢిల్లీలో జేపీ నడ్డాను కలిసిన పురందేశ్వరి పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా దగ్గుబాటి పురందేశ్వరిని

తరువాయి 2లో..

# నిరుపేదలకు వ్యవసాయ భూమి పంపిణీకి సన్నాహాలు

■ వైద్యశాఖలో 2,118 పోస్టు మంజూరు ■ పిల్లలు ఎత్తు తగ్గుతున్నారు
- ఎంపి(రాజ్యసభ) విజయసాయిరెడ్డి



అమరావతి (విజయభాను న్యూస్) : సుదీర్ఘకాలం తర్వాత రాష్ట్రంలో నిరుపేదలకు జగన్ ప్రభుత్వం వ్యవసాయ భూములను పంపిణీ చేయనుందని వైయస్సార్ సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ విజయసాయిరెడ్డి చెప్పారు. సోషల్ మీడియా వేదికగా ఆయన పలు అంశాలపై గురు వారం స్పందించారు. 23 జిల్లాల్లో 54 ఎకరాలను అర్హులైన పేదలకు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోం దని తెలిపారు. ఇందుకోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలో అర్హులైన సుమారు 47 వేల మంది లబ్ధిదారులను ప్రభుత్వం ఎంపిక చేసిందని చెప్పారు.

**వైద్యశాఖలో 2,118 పోస్టు మంజూరు....**

రాష్ట్రంలో మరో మూడు వైద్య కళాశాలలు కొత్తగా ప్రారంభింభం కానున్నాయని విజయసాయిరెడ్డి చెప్పారు. అందులో భాగంగా ప్రభుత్వం 2,118 పోస్టులను మంజూరు చేసిందని, ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది

తరువాయి 2లో..

# 'హొటల్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి'

విజయవాడ: రాష్ట్రంలో హెటల్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. హెటల్ రంగాన్నిఇండస్ట్రియల్ రంగంగా గుర్తించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గురువారం ఆంధ్రప్రదేశ్ హొటల్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహొత్సవ కార్యక్రమంలో భాగంగా మాట్లాడిన మంత్రి బొత్స.. చిన్న స్థాయి హొటల్స్ కూడా బాగుపడాలి. ఏ వర్గం కూడా ఇబ్బంది పడకూదన్నదే మా ప్రభుత్వ ఉద్దేశం. హొటల్ రంగాన్ని ఇండస్ట్రియల్ రంగంగా గుర్తించేందుకు కృషి చేస్తాం. హొటల్స్ లో భోజనం క్యాలిటీగా ఇవ్వాలి.క్వాలిటీగా ఇస్తే ప్రజలు అక్కడికే వస్తారు. ఏ రంగంలో నైనా ఫ్రెండ్లీ విధానం ఉండాలి.సమస్యలు మా దృష్టికి తీసుకువస్తే వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తాం' అని తెలిపారు. ఈ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హొటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆర్‌వి స్వామి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి బొత్సతో పాటు మంత్రి జోగి రమేస్, తూర్పు నియోజకవం ఇంచార్జి దేవినేని అవినాష్‌లు హాజరయ్యారు.





Star Facilities with
Economic Price
@999/-



Centrally located
with good hospitality

- 32 " LED TV with USB drive
- E-Safe Locker • Lift facility
- Coffee / Tea Maker • WIFI Internet
- 24 Hrs running hot/cold water
- Standby Generator
- Complimentary Mineral Water Bottle

Hotel VB Grand

9-3-17, Beside NH-5, Opp. Automotive Manufacturers,
Pithapuram Colony, Visakhapatnam-3
Cell : 07680-995759, 0891-2750555


# ఆంధ్రవిశ్వవిద్యాలయంతో ఎస్‌టిపిఐ ఎంఓయూ




ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ఆంధ్రవిశ్వవిద్యాలయంతో సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా(ఎన్‌టిపిఐ) అవగాహన ఒప్పందం చేసుకుంది. గురువారం ఉదయం ఏయూ పాలక మండలి సమావేశంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలపై ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఎస్‌టిపిఐ ఏపి,తెంగాణ డైరెక్టర్ సి.వి.డి రామ్ ప్రసాద్‌లు సంతకాలు చేసారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఎస్‌టిపిఐ

**-రూ 60 కోట్లతో స్టార్టప్, ఇంక్యుబేషన్ సెంటర్ నిర్మాణం**

**-లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో మౌళిక వసతుల కల్పన**

సహకారంతో రూ 60 కోట్లతో నూతనంగా అధునాతన మౌళిక వతసుతలో కూడిన స్టార్టప్, ఇంక్యుబేషన్ సెంటర్‌ను ఏయూలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నగరానికి చేరువలో ఏయూలో ఈ కేంద్రం ఏర్పాటు కావడం రాష్ట్ర యువతకు, ప్రధానంగా ఉత్తరాంధ్ర యువతకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. దీనికి అవసరమైన భూమిని ఏయూ పరంగా అందించడం జరుగుతోందన్నారు. మూడు దశలుగా చేపట్టే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో భాగంగా తొలి దశలో 30 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఏయూలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆ హబ్‌ను ఏర్పాటు చేసామని, దీనిలో 102 అంకుర సంస్థలు పనిచేస్తున్నాయన్నారు. మరొక 150 సంస్థలు ఏయూ కేంద్రంగా పనిచేయడానికి తమకు దరఖాస్తు చేసుకున్నాయన్నారు. నూతనంగా ఎస్‌టిపిఐ నిర్మించే ఇంక్యుబేషన్ సెంటర్ రాష్ట్ర యువత అవసరాలను పూర్తిస్థాయిలో తీర్చుతుందన్నారు. కొద్దిరోజుల్లోనే పనులు సైతం ప్రారంభం అవుతాయని,

తరువాయి 2లో..

## ఆర్బీకేల్లో రైతులకు సరిపడా విత్తనాలు అందుబాటులో వుంచాలి

### – సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం

విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** జిల్లాలో ఖరీఫ్ కు సరిపడా వరి విత్తనాలు ఆర్బీకేల ద్వారా రైతులకు పంపిణీచేయాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది. జిల్లాకు 23,387 క్వింటాళ్ల వరి విత్తనాలు అవసరం కాగా 15,364 క్వింటాళ్ల విత్తనాలు రావడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. దీనితో ప్రయివేటు వ్యాపారుల వద్ద విత్తనాలు అధిక ధరలకు కొనుక్కోవాల్సివుంటుంది. వర్షాలు కురుస్తుండడంతో వరి విత్తనాల కోసం రైతులు ఆర్బీకేల చుట్టూ తిరుగుతున్నారు. రైతుల డిమాండ్ మేరకు వరి విత్తనాలు అందుబాటులో వుంచాలి. రైతులకు ప్రస్తుతం వున్న అవకాశాలు చేదాటిపోయిన తరువాత విత్తనాలు అందుబాటులోకి తీసుకొచ్చినా ప్రయోజనం వుండదు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వరి విత్తన అవసరాలను దృష్టిలో పెట్టుకొని జిల్లాకు కేటాయింపులు పెంచాలి. రైతుకు సరిపడా విత్తనాలు సబ్సిడీపై ఇవ్వాలి. కౌలు రైతులకు కూడా విత్తన సమస్యలేకుండా రైతు భరోసా కేంద్రాల్లో ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది.

## 12న జెడ్.పి.స్థాయి సంఘ సమావేశాలు

### జిల్లా పరిషత్ సి.ఈ.ఓ ఆర్.వెంకట రామన్ వెల్లడ

శ్రీకాకుళం, జూలై 06: జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు ఈ నెల 12న నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆర్.వెంకటరామన్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన జారీచేసారు. బుధవారం జూలై 12న జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10.00 గం.లకు స్థాయి సంఘాల సమావేశం ప్రారంభం అవుతాయన్నారు. ఉదయం 10.00 గం.లకు 2వ స్థాయి, 11.00 గం.లకు 4వ స్థాయి, మధ్యాహ్నం 12.00 గం.లకు7వ స్థాయి సంఘం సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం 1.00 గం.లకు 1వ స్థాయి, 3.00 గం. లకు 6వ స్థాయి, సాయంత్రం 4.00 గం.లకు 3వ స్థాయి , సాయంత్రం 5.00 గం.లకు 5వ స్థాయి సంఘ సమావేశాలు జరగనున్నట్లు ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

## రేషన్ సరుకుల పంపిణీలో పొరపాట్లు జరిగితే కఠిన చర్యలు

### గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలి

### -ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు బి.కాంతారావు



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** చౌకధరల దుకాణాలలో మరియు ఇంటింటికి రేషన్ పంపిణీ వాహనాల ద్వారా సరుకుల పంపిణీలో పొరపాట్లు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు బి.కాంతారావు అన్నారు. గురువారం ఉదయం సివిల్ సప్లై అధికారులు , ఐసిడియస్ అధికారులతో కలిసి ఫుడ్ కమీషన్ సభ్యులు బి.కాంతారావు నగరంలో పలు రేషన్ డిపోలను, రేషన్ పంపిణీ వాహనాలను, అంగన్ వాడీ కేంద్రాలు , ప్రభుత్వ పాఠశాలలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా కంచరపాలెం, ధర్మా నగర్ ఏరియాలో గల ప్రభుత్వ చౌక ధరల దుకాణం డిపో నెం 038658 తనకి చేసి స్టాక్ సరిగా లేనందున అసంతృప్తి వ్యక్తం చేసి తగిన చర్యలు తీసుకోవాలని డి ఎస్ ఓ ను ఆదేశించారు. ఇలాంటి సంఘటన పునరావతం కాకూడదన్నారు. అనంతరం కంచరపాలెంలోని 55 వ వార్డు డిపో నెం 0366116 తనిఖీ చేశారు. బియ్యం స్టాక్ ఎంత వచ్చింది, ఎంత పంపిణీ చేశారు, ఎంతమంది కార్డ్ హెూల్డర్స్ ఉన్నారు, రైస్ కార్డు ఎన్ని ఉన్నాయి తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ధర్మా నగర్, 55 వార్డు కంచరపాలెం లో అంగన్వాడీ కేంద్రం, గోపాల్ పట్నం లో గల జివిఎంసి ప్రైమరీ స్కూల్ తనిఖీ చేసారు.

అక్కడ విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. స్కూల్ విద్యార్థులతో పాటు వారికి అందిస్తున్న భోజనాన్ని స్వీకరించారు. అంగన్ వాడీ సెంటర్ ను సందర్శించి అటెండెన్సు రిజిస్టర్ ను పరిశీలించారు. అదే విధంగా గర్భిణీలకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహార వివరాలను అడిగి తెలుసుకున్నారు. పౌష్టికాహార సరఫరాలో ఎటువంటి పొరపాట్లు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గర్భిణీ, బాలింతలకు మధ్యాహ్న భోజన పథకంతో పాటు పిల్లలకు కోడి గుడ్లు సరఫరా తదితర అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో డీఎస్ఓ సూర్యప్రకాష్ రావు, సి పి డి ఓ అర్బన్ శ్రీలత, ఫుడ్ సేఫ్టీ అధికారి అప్పారావు, లీగల్ మెట్రాలజి ఇన్స్పెక్టర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.




## 16వ వార్డులో జగనన్న సురక్ష



మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలో గల జీవీఎంసీ 16 వ వార్డులో విఎంఆర్డిఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ఆఖరి లబ్ధిదారుల వరకు సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఏ పీ డీ దుర్గా ప్రసాద్, సీ ఓ నరసింహ, జేసీఏస్ మండల కన్వర్ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ మొల్లి లక్ష్మీ అప్పారావు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు ,సచివాలయం సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

## ఎంఎఎస్ ఆర్ ఎమ్ నందు ఫార్మా ఉద్యోగులకు స్టాటిక్ ఎలక్ట్రిసిటీ మీద శిక్షణ




పరవాడ : ఏపి డిపార్ట్మెంట్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆధ్వర్యంలో అనకాపల్లిజిల్లా పరవాడ మండలం ఫార్మా సంస్థల ఉద్యోగులకు గురువారం ఎంఎఎస్ ఆర్ ఎమ్ భవనం నందు స్టాటిక్ ఎలక్ట్రిసిటీ మీద శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్ అతిథిగా జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ జెట్టి శివశంకర్ రెడ్డి,విశిష్ట అతిథిలుగా డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వి సురేష్,ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ పి చిన్నారావు,ఎంఎఎస్ ఆర్ ఎమ్ కార్యదర్శి జెట్టి సుబ్బారావు పాల్గొన్నారు.శిక్షణలో పాల్గొన్న ఉద్యోగులు స్టాటిక్ ఎలక్ట్రిసిటీ కి సంబంధించిన నాలెడ్జ్ ను క్షుణ్ణంగా నేర్చుకోవాలని సూచించారు.యాజమాన్యాలు ఫ్యాక్టరీస్ చట్టంలోని నిబంధనలను అతిక్రమించి ఉద్యోగ భద్రతను విస్మరిస్తే ఉత్పత్తి ప్రక్రియలో నిర్లక్ష్య వైఖరి వలన తీవ్ర ప్రమాదాలు సంభవిస్తే కఠినచర్యలు తీసుకోబడతాయని హెచ్చరిస్తూ కొన్ని భద్రతా సూచనలు చేసారు.ముఖ్య శిక్షకులు విద్యాధరరావు,కె భరత్ మరియు వారి బృందం తమ పవర్ పాయింట్ శిక్షణ లో స్థిర విద్యుత్ వలన కలిగే ప్రమాదాలు వాటి నివారణ,వివిధ రకాల చేతి తొడుగులు,ఎర్త్ మోనటరింగ్ సిస్టమ్,వివిధ శరీర అవయవాలకు కలిగే ప్రమాదాలు,కొన్ని రసాయన ఆవిరులు పీల్చడం వలన శరీరం లోపల గుండె,ఊపిరితిత్తులు,కిడ్నీలు,జీర్ణాశయం,రక్తనాళాలు వంటి అంతర్గత అవయవాలకు ఏవిధమైన హాని జరుగుతుందో వాటి నివారణకు ఎలాంటి భద్రతా ఉపకరణాలను వినియోగించాలో విశదీకరించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో పరవాడ మరియు అచ్యుతాపురం పరిశ్రమల నుండి 205 మంది సేఫ్టీ అధికారులు,198 కెమిస్ట్ లు పాల్గొన్నారు.

## ఖచ్చితమైన, నాణ్యమైన సమాచారం సంగ్రహించాలి

### -హెల్త్‌మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్‌పై రెండు రోజులు శిక్షణ తరగతులు ప్రారంభం

### -కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ డిప్యూటి డైరెక్టర్ జనరల్ అంజలీ రావత్




ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ఖచ్చితమైన, నాణ్యమైన సమాచారం సంగ్రహించే విధానాలను అవలంభించాల్సిన అవసరం ఉందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మంత్రిత్వ శాఖ గణాంఖ శాఖ డిప్యూటి డైరెక్టర్ జనరల్ అంజలి రావత్ అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం జనాభా అధ్యయన కేంద్రం, భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సౌజన్యంతో గ్రీన్ పార్క్ హెూటల్‌లో నిర్వహిస్తున్న రెండు రోజుల వర్క్‌షాప్‌ను గురువారం ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ హెల్త్‌మేనేజ్‌మెంట్‌లో సమాచారాన్ని సేకరించడానికి నూతన విధానాలను అవలంభించడం జరుగుతోందన్నారు. వీటిపై విస్తృత అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నేడు గ్రామీణ స్థాయిలో సమాచారం అవసరం ఏర్పడుతోందన్నారు. అన్ని మంత్రిత్వ శాఖలు హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్‌లో పొందుపరచిన సమాచారాన్ని ఉపయోగించడం జరుగుతోందన్నారు.

సమాచారాన్ని అందించడంతో పాటు నాణ్యమైన సమాచారాన్ని అందించే విధంగా వ్యవస్థలను బలోపేతం చేస్తున్న విధానం వివరించారు. నూతన విధానాలపై అవసరమైన శిక్షణ కార్యక్రమాలను సైతం నిర్వహిస్తామన్నారు. హెచ్‌ఎంఐఎస్‌లను పటిష్టం చేయడంలో జనాభా పరిశోధనకేంద్రాల ప్రాధాన్యతను తెలియజేశారు. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా అవసరమైన అధ్యయనాలు జరపడానికి పిఆర్‌సిలలోని నిపుణుల సహకారం స్వీకరించాలని సూచించారు. జనాభా వృద్ధిలో ముందుంటున్న భారత్‌లో జనాభా పరిశోధన కేంద్రాలను పటిష్టం చేయడం ఎంతో అవసరమన్నారు. ఈ దిశగా తాము పనిచేస్తున్నామన్నారు. నూతన విధానాలను అవలంభించే సమయంలో కొన్ని సమస్యలు వస్తాయని వాటిని సరళతరం చేయాలని సూచించారు.

## చంద్రయాన్ 3 ప్రయోగంకు రంగం సిద్ధం

వాతావరణం ఉంది అక్కడ వాతావరణ పరిస్థితుల పైన అధ్యనం చేయడానికి భవిషత్‌లో మానవ సహిత చంద్రయాన్ ప్రయాణానికి అవసరమైన పరిశోధనల కోసం ఈ చంద్రయాన్ –3 ప్రయోగాన్ని నిర్వహిస్తుంది. ఈ ప్రయోగం జరిగిన 42 రోజుల తరువాత ఉపగ్రహంలోని ల్యాండర్ చంద్రునిపై దిగే విదంగా ఉపగ్రహాన్ని శాస్త్రవేత్తలు రూపకల్పన చేశారు. అంటే భూమి నుండి 42 రోజుల పాటు ఉపగ్రహం చంద్రుని వైపుకు ప్రయాణం చేస్తుంది.

2008 లో ఇస్రో ప్రయోగించిన మొదటి చంద్రయాన్ –1 ప్రయోగం ద్వారా పంపిన ఆర్బిటర్ ద్వారా చంద్రునిపై నీటి ఆనవాళ్లను ఇస్రో గుర్తించడం జరిగింది. అలాగే 2019 చేపట్టిన చంద్రయాన్ –2 ప్రయోగంలో ఆర్బిటర్ ద్వారా ఒక ల్యాండర్‌ను, ఒక రోవర్‌ను పంపడం జరిగింది. లాండింగ్ సమయంలో సంబంధాలు తెగిపోవడంతో అది కాస్త పాక్షిక విజయంగా మిగిలిపోయింది. అపజేయలు విజయాలకు సోపానాలు అనే విషయం జగమెరిగిన సత్యం అనే విషయం అందరికి తెలుసు అందుకే ఇస్రో ఇప్పుడు రెట్టించిన ఉత్సాహంతో చంద్రయాన్ –3 తయారు చేసి ప్రయోగానికి సిద్ధం చేసింది. ఇప్పటికే చంద్రునిపై అడుగు పెట్టి సత్తా చాటిన అమెరికా, రష్యా, చైనా దేశాల సరసన చేరడానికి భారత్ కూడా చంద్రయాన్ –3 ప్రయోగ విజయం కోసం ఎదురుచూస్తుంది. ఈ ప్రయోగానికి సంబందించిన విండో జులై 12 నుండి 19 వరకు అందుబాటులో ఉంటున్న నేపథ్యంలో 14 వ తేదీన ప్రయోగానికి ముహూర్తం నిర్ణయించారు.

## ముందస్తు ఎన్నికలకు వెళ్లే ప్రసక్తి లేదు

క్లియర్ కట్‌గా చెప్పారు. ముందుస్తు ఎన్నికల పేరుతో కొన్ని మీడియా ఛానెళ్లు హడావుడి చేస్తున్నాయని అన్నారు. కాగా, సజ్జల గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జగనన్న సురక్ష కార్యక్రమానికి అద్భుతమైన స్పందన వస్తోంది. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకుంటాం. మళ్లీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రతీ ఎమ్మెల్యేకు ప్రజలు ఇదే చెబుతున్నారు. సీఎం జగన్ పూర్తిగా పాజిటివ్ ఓటునే నమ్ముకున్నారు. ముందస్తు ఎన్నికలపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కొన్ని రాజకీయ పార్టీలకు కొమ్ముకాసే మీడియా ఛానెల్స్ హడావుడి ఇది. ప్రజలను గందరగోళానికి గురిచేయవద్దు.

చంద్రబాబు అలిపిరి ఘటనను అడ్డం పెట్టుకోవాల్సిన పని మాకు లేదు. ఆ పేరుతో చంద్రబాబు తన పార్టీని బతికించుకోవాలని చూస్తున్నారు. ముందస్తుపై ఎల్లోమీడియాలో రాసుకుని మమ్మల్ని వివరణ అడిగితే ఎలా?. ముందస్తు అనేది చంద్రబాబు చేసే గేమ్ ప్లాన్ మాత్రమే. పవన్‌తో ఐదో, ఆరు సీట్ల గురించి చర్చించుకునేందుకు ప్రచారం చేసుకుంటున్నారు. ఊగిసలాడే వారిని పార్టీలోకి చేర్చుకునేందుకు చంద్రబాబు, పవన్ ఆడే గేన్ ప్లాన్ ఇది. ఒక రకంగా ఇది జనాన్ని మోసం చేయటమే.

రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రజలకు బాగా అందుతున్నాయి. అందుకే ప్రజలు కూడా మాపై పాజిటివ్‌గా ఉన్నారు. అందుకే నేషనల్ మీడియా చేసిన సర్వేలో కూడా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చింది. అమరావతిలో పేదలకు ఇళ్లు రాకూడదని టీడీపీ కోరుకుంటోంది. రామోజీరావు, రాధాకృష్ణ, చంద్రబాబు పేదల పొట్ట కొట్టాలని చూస్తున్నారు. పేదలకు ఇళ్లు ఇస్తామంటే ఎవరైనా వద్దంటారా?. బీజేపీ ఎవరిని అధ్యక్షుడిగా పెట్టుకుంటుందో అది వారి ఇష్టం. వారితో మాకేం పని?. మీడియా చేసే ప్రచారాలతో మాకు సంబంధం ఏం ఉంది? అని ప్రశ్నించారు.

## ఆంధ్రవిశ్వవిద్యాలయంతో ఎస్‌టిపిఐ ఎంఓయూ

సిపిడబల్యూడితో భవనాల నిర్మాణం జరుపుతారన్నారు. ఆర్థిక రాజధానిగా నిలుస్తున్న విశాఖకు ఈ కేంద్రం ఎంతో ఉపయుక్తగా నిలుస్తుందన్నారు. నేడు ఎస్‌టిపిఐ అందిస్తున్న సహకారం అతిపెద్ద వనరుగా రూపాంతరం చెందుతుందన్నారు.

ఎన్‌టిపిఐ డైరెక్టర్ సి.వి.డి రామ్ ప్రసాద్ మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఎస్‌టిపిఐ విస్తరణ జరుగుతోందన్నారు. అనువైన స్థలాన్ని అందించిన ఏయూకి కృతజ్ఞతలు తెలిపారు. ఐటి పరిశ్రమలు, స్టార్టప్ రంగాలను ప్రోత్సహిస్తామన్నారు. భవిష్యత్తులో విశాఖలో మరిన్ని కార్యక్రమాలను చేపడతామన్నారు.సానుకూల పరిస్థితులు విశాఖలో ఉన్నాయన్నారు.

ఎస్‌టిపిఐ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ బి.సురేష్ మాట్లాడుతూ ఐటి రంగం పురోభివృద్ధికి ఏయూలో ఏర్పాటవుతున్న స్టార్టప్–ఇంక్యుబేషన్ కేంద్రం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. మానవ వనరులకు అనుగుణంగా ఉన్నత అవకాశాలు లభిస్తాయన్నారు. స్థానిక ప్రతిభను జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం వీలవుతుందన్నారు.

కార్యక్రమంలో ఎస్‌టిపిఐ సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎస్.రవి శంకర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏ.సుందర్ సింగ్, ఏయూ విద్య విభాగాధిపతి డాక్టర్ టి.షారోన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వ్యవసాయ భూమి పంపిణికి సన్నాహాలు

అని చెప్పారు.

**ఐదేళ్లలోపు పిల్లలు ఎత్తు తగ్గుతున్నారు...**

బ్రిటన్‌లో జరిపిన ఒక అధ్యయనం నుండి షాకింగ్ ఫలితాలు వెలువడ్డాయని, దీని నుండి ప్రతి ఒక్కరూ చాలా విషయాలు తెలుసుకోవాలన్నారు. బ్రిటన్‌లో ఐదేళ్లలోపు పిల్లల సగటు ఎత్తు తగ్గినట్లు బ్రిటన్‌లోని థింక్ ట్యాంక్ 'ఫుడ్ ఫౌండేషన్' అధ్యయనంలో తేలిందన్నారు. 1985 నాటి 200 దేశాల హైట్ ర్యాంకింగ్‌లో, ఈ వయస్సులో ఉన్న బ్రిటిష్ పిల్లలు 69వ స్థానంలో ఉన్నారని చెప్పారు. ఆహారపు అలవాట్లలో వచ్చిన మార్పు వల్ల పిల్లల సగటు ఎత్తు తగ్గిపోయి దుష్ప్రభావాలకు జంక్ ఫుడ్ ప్రధాన కారణమని ఈ దేశ నిపుణులు చెబుతున్నారని ఆందోళన వ్యక్తం వేశారు.

## నాకిచ్చిన బాధ్యతలు నిబద్ధతతో పని చేస్తా

ఎంపిక చేసిన సమయంలో ఆమె తీర్థయాత్రల్లో ఉన్నారు. ఈ క్రమంలో గురువారం ఢిల్లీకి చేరుకున్న పురందేశ్వరి.. జేపీ నడ్డాతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తనపై నమ్మకం ఉంచి బీజేపీ రాష్ట్ర బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలియపారు.

ఇదే విషయాన్ని ట్విట్టర్ ద్వారా దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. "జేపీ నడ్డా గారిని కలిశాను. నాపై ఉంచిన నమ్మకానికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశాను. నాకిచ్చిన బాధ్యతల విషయంలో నిబద్ధతతో పని చేస్తానని మాటిచ్చా. ఏపీలో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తాను. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఆంధ్రుల ప్రయోజనాలను కాపాడేందుకు కృషి చేస్తాను." అని దగ్గుబాటి పురందేశ్వరి ట్వీట్ చేశారు. రాష్ట్ర బీజేపీలో అందర్నీ కలుపుకుని ఏపీలో పార్టీ బలోపేతం కృషి చేస్తానని చెప్పారు.

## నైపుణ్యాల పెంపునకు శిక్షణ

విజయనగరం : నిరుద్యోగ అభ్యర్థులకు శిక్షణలు ఇచ్చేందుకు నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్(ఎన్ఏసీ) సిద్ధమయ్యాయి. నైపుణ్యాల పెంపే లక్ష్యంగా ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నాయి. ఈ మేరకు కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం, విజయనగరంలోని బీసీ కాలనీలో ఉన్న న్యాక్ కేంద్రాన్ని ఎంపిక చేశారు. తర్ఫీదు అనంతరం బహుళజాతి సంస్థల్లో కొలువులు కూడా ఇవ్వనున్నారు.

# జగనన్న సురక్ష – నిరుపేదల పాలిట సుభిక్ష



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : జీవియంసి భీమిలి జోన్ 2వ వార్డు లో లక్ష్మీవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో భీమిలి శాసస భ్యులు అవంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అవంతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం మొదలు పెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం భీమిలి నియోజకవర్గంలో గ్రామ గ్రామాన వార్డు లలో నాయకులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పర్యటిస్తూ వారి సమస్యలు అవసరతలు తెలుసుకుని సత్వర పరిష్కారం చేస్తున్నారని అందులో భాగంగా 11 రకాల సర్టిఫికేట్ లు అందిస్తున్నారని రాష్ట్ర మొత్తం మీద కొన్ని లక్షల కుటుంబాలు కు ఎంతో మేలు చేకూర్చడం జరుగుతుందని చరిత్ర పుటలలో సువర్ణాధ్యాయాలుగా లిఖించే విదంగా జగనన్న ప్రతీ వైసిపి శ్రేణులు గర్వంతో కాలర్ ఎత్తుకుని చెప్పుకునే లా పాలన అందించడం ఆయనకే సొంతమని గత ప్రభుత్వం జన్మభూమి కమిటీలతో అవినీతికి,విపక్షతకు పారకాష్టగా పాలన సాగిస్తే వైసిపి ప్రభుత్వం మాత్రం కులం మతం ప్రాంతం పార్టీలకు అతీతంగా పరిపాలన గత ప్రభుత్వం బీసీల తోకలు కత్తిరిస్తాం ఎస్సీలుగా పుట్టాలని ఎవరైనా అనుకుంటారా హేళన చేస్తే మన జగనన్న నా బీసీ, నా ఎస్సీ, నా ఎస్టి, నా మైనార్టీ, అని అణగారిన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు గత ప్రభుత్వం చదువులు కేవలం ధనవంతుల కోసం అయితే మన ప్రభుత్వం ఇంగ్లీష్ మీడియం అమ్మ ఒడి విద్యా కానుక విద్యా దీవెన వసతి దీవెన నాడు నేడు వంటి సంక్షేమ పథకాలతో చదువుకు పెద్దపీట వేస్తుందని ప్రజలంతా వైసిపి ప్రభుత్వం వైపే ఉన్నారని మళ్ళీ వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు

.అనంతరం అవంతి శ్రీనివాసరావు పసుపులేటి బాలరాజు చేతులు మీదుగా 2వ వార్డు లో 1200 మందికి సర్టిఫికెట్ లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు జీవియంసి నాయకులు సచివాలయం కన్వినర్ లు గృహ సారథులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# 2వ వార్డు లో జోనల్ కమిషనర్ పర్యటన



భీమునిపట్నం : విజయభాను న్యూస్ : 2వ వార్డు చిల్ల పేట లక్ష్మీవారం 2వ వార్డు చిల్లపేట లో భీమిలి జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము చిల్లపేట రెల్లి వీది కోలనీ పర్యటించి మొదటిగా తడి చెత్త – పొడి చెత్త తోపాటు డెంగ్యూ వ్యాధి ప్రభలన పై ప్రజలకు అవ గాహన కల్పించడం తో పాటు వారి సమస్యలు లో భాగమైన విద్యుత్ స్తంభాలు మరియు వీది లైట్లు వేయిస్తానని అలాగే స్థానిక బిల్డర్ లతో చర్చించి సిసి రోడ్డు నిర్మాణాలు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాలు చేపట్టడం జరుగ ుతుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 1వ వార్డు సీనియర్ నాయకులు పి ఏ సీ ఎస్ చైర్మన్ అక్కరమాని రామానాయుడు వార్డు ప్రెసిడెంట్ చిల్ల భాస్కర్ రెడ్డి – సీనియర్ నాయకులు బింగి హరి కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ దక్షిణంలో బాబూజీ వర్ధంతి వేడుకలు

## ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు...
## మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగజీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుపల్లి



అక్కయ్యపాలెం, విజయభాను న్యూస్ : విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలో 27వార్డ్ దొండపర్తి నెహ్రూ బజార్ దగ్గర లో ఎస్సి కోలనీ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగజీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజీవన్ రామ్ గొప్ప స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త అని కొనియాడారు.భారత పార్లమెంట్ లో నలభై ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించారు.1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్ క్లాసెస్ లీగ్ అనే సంస్థ ను స్థాపించడంలో కీలక పాత్ర పోషించారు. మరీ ముఖ్యంగా 1971లో ఇండో –పాక్ యుద్ధం జరిగిన సమయం లో భారత్ రక్షణ మంత్రి గా ఉన్నారు, ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పాటుకు సుగమం ఏర్పడింది. భారత దేశంలో హరిత విప్లవం సక్సెస్ చేయడంలో జగ్జీవన్‌రామ్ కీలకపాత్ర పోషించారు. దేశ స్వాతంత్ర పోరాటంలో ముందున్నారు. సత్యాగ్రహం, శాసనోల్లం ఘన ఉద్యమం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఆయన నడిచిన బాట... అనుసరించిన ఆదర్శాలు... చూపిన సంస్కరణ మార్గాలను గుర్తు చేసుకుంటూ... ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు 27వార్డ్ ప్రెసిడెంట్ నీలాపు సర్వేశ్వర రెడ్డి, స్టేట్ రోడ్స్ డెవలప్మెంట్ డైరెక్టర్ అమ్మాజీ, అజయ్ రెడ్డి, అనిల్,మధు, లక్ష్మి, రమణ, దేవి, లక్ష్మణ్, సతీష్, రామారావు సచివాలయం కన్వినర్స్, గృహశారదులు, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా బాబూ జగజ్జీవన్ రావ్ వర్ధంతి

## మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, జియన్ఆర్



నర్సీపట్నం, విజయభాను న్యూస్ : దళిత, గిరిజనులపై మూత్ర విసర్జన చేసే సమాజంలో ఉండడం సిగ్గుచేటని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి అన్నారు. గురువారం ఆమె తన నివాసంలో అన్న జిఎన్ఆర్ తో కలిసి బాబు జగజీవన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివక్షకు గురిచేసి, బహిరంగంగా అవమానించి, కాళ్ళు కడిగి సన్మానం చేయడం ద్వారా వివక్ష అనే భావన తొలగిపోదు అని అన్నారు. నేటికీ కూడా మనువాదులు ఉండే సమాజంలో ఉన్నామనే భావనను ప్రతిసారి ఏదో ఒక ఘటన ద్వారా గుర్తు చేస్తూనే ఉన్నారన్నారు. ఇకనైనా దళిత గిరిజనులు ఏకమై చదువుపై దృష్టి కేంద్రీకరించాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ ఎండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యమ్ అప్పలరాజు దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రాజాంలో 8న ఉచిత వైద్య శిబిరం

## హాజరుకానున్న ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ శివన్నారాయణ

రాజాం (విజయభాను న్యూస్) : జిబిఆర్ ఫౌండేషన్(బాపట్ల) ఆధ్వర్యంలో కొంక్యాన గోవిందరాజులు చారిటబుల్ ట్రస్టు కళాకాంత్ ఫౌండేషన్, శ్రీచౌడేశ్వరి దేవాంగ యువజన సంఘం ప్రోత్సాహంతో ఈ నెల 8న ఉదయం 7 గంటల నుంచి రాజాం వస్త్రపురికాలనీలో రామమందిరం (ఎలిమెంటరీ పాఠశాల పక్కన) వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు ఆ సంస్థల ప్రతినిధులు కొంక్యాన మురళీధర్, కొంక్యాన వేణుగోపాల్, బి.శ్రీనివాసరాజు, ఎస్ఎంసి చైర్మన్ చప్పటి పెంటయ్యలు గురువారం తెలిపారు. ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ గోపాలం శివన్నారాయణ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య సేవలు అందించనున్నట్టు పేర్కొన్నారు. బిపి, సుగర్, ఫిట్స్, పక్షవాతం పేషెంట్లకు దశాబ్ధకాలంగా రాష్ట్ర వ్యాప్తంగా జిబిఆర్ ఫౌండేషన్ ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్టు పేర్కొన్నారు. రాజధాని ప్రాంతం నుంచి ప్రముఖ వైద్య నిపుణులు వస్తున్నందున అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# వైసీపీ ప్రభుత్వంలో ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు

## ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి రాజు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : వైసిపి ప్రభుత్వంలో ప్రజల వద్దకే ప్రభుత్వం సేవలు అందిస్తున్నామని ఎలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు అన్నారు . గురువారం దుప్పితూరు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు . ప్రజలకు అవసరమైన సేవలను అందించేందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం రూపొందిం చారన్నారు . గతంలో ప్రభుత్వ పథకాలు పొందాలని పొందాలన్నా ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడే వారిని , నేడు వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో... ఎంపీపీ కోన సంధ్య బుజ్జి , జడ్పిటిసి లాలం రాంబాబు, కో జెడ్పిటిసి నర్మాల కుమార్ , వైసిపి మండల పార్టీ అధ్యక్షులు దేశం శెట్టి శంకరరావు, సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు , మాజీ వైస్ ఎంపీపీ వడిశల శ్రీనివాసరావు, ఎంపీటీసీలు శనివాడ జువ్వాల నాయుడు, వైసీపీ నాయకులు తోట వెంకటేష్, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్‌కు అంతరాయం

భీమునిపట్నం : విజయభాను న్యూస్ : లైన్ లను తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించుట మరియు ఇతర మరమ్మత్తుల నిమిత్తము నేడు శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 4గంటల వరకు %ఎ% గొల్లల్ల పాలెం, కుమ్మరిపాలెం, బిల్లాలమెట్ట, మామిడిపాలెం, అనందవనం, జే.వి, అగ్రహారం, కొత్తవలస, నిడిగట్టు ప్రాంతాలలో విద్యుత్ నిలుపువేయడం జరుగుతుందని భీమిలీ ఎ పి ఈ పి డీ సి ఎల్ ఏఇ యు శంకరయ్య తెలిపారు ప్రజలు సహకరించాలని కోరారు.

# గుమ్మకోట అంగన్వాడి కేంద్రాన్ని ఐ. సి.డి.యస్ పీడి తనిఖీ..

## ఐసిడిఎస్ పీడి సూర్యలక్ష్మి



అనంతగిరి– విజయభాను న్యూస్ : మండలంలోని గుమ్మ కోట పంచాయతీ కేంద్రంలో అంగన్వాడి కేంద్రాన్ని ఐసిడిఎస్ పీడి సూర్యలక్ష్మి గురువారం సందర్శించారు,అంగన్వాడి కేంద్ర భవనం పరిశీలించి పిల్లలు యొక్క యోగ క్షేమలు అంగన్వాడీ టీచర్ సింహాచలంని అడిగి తెలుసుకున్నారు,ప్రతిరోజు పౌష్టిక ఆహారం బాలింతలకు,గర్భిణీ స్త్రీ లుకు,పిల్లలుకు ప్రతిరోజు అందించాలని, తల్లి తండ్రులు పిల్లలుకు ప్రతి రోజు అంగన్వాడీ సెంటర్ కి పంపించాలిని తెలిపారు అనంతరం పి.డి.సూర్య లక్ష్మి చేతులు మీదగా అన్న ప్రశ్న జరిపించడంజరిగింది,ఈ కార్యక్రమంలో గుమ్మకోట సేక్టర్ సూపర్ వైజార్ శ్యామల, రేగావని వలస అంగన్వాడీ సెంటర్ కార్యకర్త కె. లక్ష్మి, గర్భిణీ లు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు,

# సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో

## "ఉక్కు పరిరక్షణ కై 24 గంటల దీక్ష" పోస్టర్ ఆవిష్కరణ

భీమునిపట్నం : విజయభాను న్యూస్ శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి శనివారం ఉదయం 10 గంటల వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు రక్షణకై 24 గంటల దీక్షను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ భీమిలి జోన్ కన్వీనర్ ఆర్ఎస్ఎన్ మూర్తి అన్నారు. ఈ మేరకు చిట్టివలస సిఐటియు ఆఫీసు వద్ద గురువారం పోస్టర్ రిలీజ్ చేసారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ అమ్మకం ఆపాలనీ, స్టీల్ ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో నడిపించాలనీ, స్టీల్ ప్లాంట్ కి సొంత గనులు వర్కింగ్ క్యాపి టల్స్ ఇవ్వాలనీ, 8500 మందికి పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వాలనీ, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం టిడిపి జనసేన కేంద్రంతో పోరాడాలనీ, స్టీల్ ప్లాంట్ అమ్మకం ఆపాలనీ తదితర డిమాండ్లతో జరుగుతున్న దీక్షను జయప్రదం చేయండనీ చెప్పారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జోన్ సహాయ కార్యదర్శి ఎస్. అప్పలనాయుడు, స్వామి, హరి, గోవింద తదితరులు పాల్గొన్నారు.

# కలపాక లో ముస్తాబవుతున్న వైఎస్సార్ విగ్రహం

## 8 వతేదీన అంగరంగ వైభవంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



పరవాడ, విజయభాను న్యూస్ : పరవాడ మండలం కలపాక పంచాయతీలో ఈనెల 8 వ తేదీ కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకు లు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసామని కలపాక సర్పంచ్ బోండా కనకారావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం కీర్తిశేషులు మాజీ ముఖ్య మంత్రి వర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కలపాక పంచాయతీలో ఆయన జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసా మన్నారు... వైయస్సార్ జయంతి వేడుకలకు వైయస్సార్ విగ్రహం ముస్తాబయింది అని పేర్కొన్నారు.. రాష్ట్రంలో తొలి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం మండపంతో నిర్మించిన ఘనత కలపాక పంచాయతీకి చెందుతుంది అనడంలో ఎటువంటి సందేశం లేదు... కలపాక పంచాయతీలో .. వైయస్సార్ మీద అభిమానంతో ఆయన మరణించిన 20 రోజులకే ఆయన విగ్రహం పెట్టడం ప్రారంభించడం ఎంతో అభినందనీయమన్నారు... ఏదేమైనప్పటికీ వైయస్సార్ మీద అభిమానం ఆయన విగ్రహాన్ని మండపంతో నిర్మించి ఆయన మీద అభిమానాన్ని కలపాకసర్పంచ్ బోండా కనకారావు చాటుకున్నారు... రంగు రంగులు తో మండపం ఎనిమిదో తారీకున జరగనున్న వైఎస్ఆర్ జయంతికి ముస్తాబయింది అని ఆయన అభిమానులు పేర్కొన్నారు..

# వరదనీటిని తరలింపు చర్యలు చేపట్టిన కమిషినర్



రాజాం (విజయభాను న్యూస్) : రాజాం పట్టణంలో పాలకొండ ప్రధాన రహదారిలో వరదనీటిని తరలించే ప్రయత్నం మున్సిపల్ కమిషినర్ డీటీవీ కృష్ణారావు చేపట్టారు. బుధవారం రాత్రి కురిసిన బారీ వర్షానికి రోడ్డుమొత్తం జలమయంగా మారింది. ఎక్కడికక్కడే నీటి నిల్వలు గోతుల్లో ఉండిపోయాయి. కమిషినర్ తో పాటు మున్సిపల్ అధికారులు ఈ గోతులు పూడ్చి, ప్రొక్లెయిన్ ద్వారా నీటిని దిగువ ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేశారు.

# విజయభాను సంపాదకీయం

## విజయవంతం చేయడం సాధారణ విషయం కాదు.

'పోలవరం నిర్వాసితుల పోరుకేక' మహా పాదయాత్ర జయప్రదమైంది. ప్రాజెక్టు వల్ల భూములు, ఊళ్లు, ఇళ్లు, సర్వం కోల్పోయిన లక్షల మంది అభాగ్యుల పునరావాసంపై దశాబ్దాలుగా ప్రభుత్వాలు చూపుతున్న నిర్లక్ష్యాన్ని ఎలుగెత్తింది పాదయాత్ర. అందుకే పాదయాత్రకు వివిధ పార్టీలు, సంఘాలు, సంస్థల నుంచి మద్దతు, సంఘీభావాలు వెల్లువెత్తాయి. పాదయాత్రకు హర్షాతిరేకాలు, అభినందనలు లభించాయి. అడవుల్లో, మారుమూల ఏజెన్సీలో నిర్వాసిత గ్రామాల్లో పాదయాత్ర తలపెట్టడం అతిపెద్ద సవాల్ కాగా అడ్డంకులను అధిగమించి విజయవంతం చేయడం సాధారణ విషయం కాదు. జూన్ 20న అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాకలో సమరోత్సాహంతో ప్రారంభమైన సిపిఎం పాదయాత్ర చివరి మజిలీ విజయవాడ చేరే వరకు మడమ తిప్పలేదు. 380 గ్రామాలను సందర్శిస్తూ 400 కిలోమీటర్లు అప్రతిహతంగా సాగింది. మండుటెండలను, వర్షాలను, ఆరోగ్య సమస్యలను పాదయాత్రీకులు లెక్కచేయకుండా ముందుకేనన్నారు. 500 మందికిపైగా వలంటీర్లు పాల్గొనగా అత్యధికులు యువతే. వందకుపైన మహిళలు తుదికంటా కదంతొక్కడం విశేషం. హంగు ఆర్భాటాలతో హైవేలపై జరుగుతున్న మిగతా పాదయాత్రలకు పోలవరం నిర్వాసితుల పాదయాత్ర పూర్తి భిన్నం అయినందునే సర్వత్రా శభాష్ అనిపించుకుంది.

పోలవరం నిర్వాసితులది బతుకు పోరాటం. ఏళ్లతరబడి తమ ఆవేదనను ప్రభుత్వాలకు తెలుపుతూనే ఉన్నారు. అయినా ఉలుకు పలుకు లేదు. లక్షా ఆరువేల కుటుంబాలు ఖాళీ చేయాల్సిన పరిస్థితి. అడవినే నమ్ముకొని బతుకు సాగిస్తున్న గిరిపుత్రులు, ఎస్‌సి, బిసి, పేదలు కకావికలం అవుతున్నారు. ప్రాజెక్టు వలన లక్షల ఎకరాలకు సాగునీరు, వందల గ్రామాలకు తాగునీరు అందుతుంది కాబట్టి 'పోలవరం'ను రాష్ట్రానికి జీవనాడిగా పేర్కొనవచ్చు. సమాజాభివృద్ధికి దోహదపడే ప్రాజెక్టు కోసం సర్వస్వం అర్పించిన తమ పట్ల ప్రభుత్వాలు చూపుతున్న నిర్లక్ష్యంపై తమకు దిక్కెవరని ఆందోళనగా ఉన్నారు. వారికి సిపిఎం అండగా నిలిచి పోరాడుతోంది. నిర్వాసితుల సమస్యలను నేరుగా ఆకళింపు చేసుకోడానికి పాదయాత్ర చేపట్టింది. నిరాశ్రయుల్లో వారి భవిష్యత్తుకు భరోసా, ఆత్మవిశ్వాసం కల్పించింది. ఉద్యమ స్ఫూర్తిని రగిలించింది. పోలవరంలో ఇమిడిఉన్న చట్టాలను, నిర్వాసితుల హక్కులను, ప్రభుత్వాలు ఇచ్చిన హామీల సాధనకు పోరాటమే మార్గమని దిశా నిర్దేశం చేసింది. అందుకే ఈ పాదయాత్ర ఒక మైలురాయి కాగలిగింది.

డ్యామ్ నిర్మాణాన్ని మాత్రమే లెక్కించి నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్‌ను ప్రభుత్వాలు పరిగణనలోకి తీసుకోవట్లేదు. మొత్తం ప్రాజెక్టు అంచనాల్లో ఇప్పటికి 22 శాతమే పూర్తయింది. అందులో ఆర్ అండ్ ఆర్ 11 శాతం మాత్రమే. జాతీయ ప్రాజెక్టు అంటున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆర్ అండ్ ఆర్ బాధ్యత తనది కాదని మెలికలు పెడుతోంది. రాష్ట్ర విభజన అనంతరం ఇప్పటి వరకు కేంద్రం ఇచ్చిన రూ.14 వేల కోట్లల్లో ఆర్ అండ్ ఆర్ లేదు. వైసిపి సర్కారొచ్చాక కేంద్రం నుంచి తెచ్చిన 7,600 కోట్లలో నిర్వాసితులకు ఖర్చు చేసిందేమీ లేదు. తాజాగా కేంద్రం నుంచి వస్తాయంటున్న 12 వేల కోట్లలో ఆర్ అండ్ ఆర్ భాగమెంతో తెలీదు. తొలిదశ, మలిదశ వివాదం ఉండనే ఉంది. గోదావరిపై అడ్డంగా కాఫర్‌డ్యాం కట్టడం వలన ఊహించని స్థాయిలో వరదనీరు వెనక్కి తన్ని కాంటూర్ లెక్కల్లో చూపని గ్రామాలు సైతం మునుగుతున్నాయి. పునరావాస కాలనీలూ మునుగుతున్నాయి. ప్రజలు కట్టుబట్టలతో ఇళ్లొదలాల్సిన దుస్థితి. ఇక్కడా సహాయ చర్యల్లో ప్రభుత్వానిది వైఫల్యమే. ముంపు గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమం, విద్య, వైద్య సౌకర్యాలు నిలిచిపోయాయి. నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలని సిపిఎం పాదయాత్ర డిమాండ్ చేసింది. పాదయాత్ర ప్రారంభం మాత్రమేనని స్పందించకుంటే అందరినీ కలుపుకొని ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించింది. నిర్వాసితుల సమస్యలపై చర్చిస్తామని బుధవారం హైలెవల్ సమావేశం ఏర్పాటు చేసిన ఇరిగేషన్ మంత్రి అంబటి రాంబాబు, రాజమండ్రిలో మరో భేటీ అంటున్నారు. ప్రజలను విస్మరించిన ప్రభుత్వాలు మనజాలవని, ప్రజలు బుద్ధి చెబుతారని చరిత్ర తరచు నిరూపిస్తూనే ఉంది. నిర్వాసితుల గుండె చప్పుడును ప్రపంచానికి వినిపించిన పాదయాత్రీకులకు జేజేలు. పార్టీలు, యావత్ పౌర సమాజం నిర్వాసితుల బతుకు పోరుకు మద్దతిచ్చి నాగరిక సమాజమని చాటాలి.

## క్రీడలు క్రమశిక్షణకు నాంది

శ్రీకాకుళం : క్రీడలు శారీరిక దృఢత్వంతో పాటు శక్తిని పెంచుతుందని ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు , మాజీ ఉప ముఖ్యమంత్రి, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. రాష్ట్ర వూషు అసోసియేషన్ ఆధ్వర్యాన జిల్లాలో ఈ నెల 15, 16వ తేదీల్లో జరుగనున్న 10వ సబ్ జూనియర్, 9వ జూనియర్ బాల,బాలికల రాష్ట్రస్థాయి వూషు పోటీలను శ్రీకాకుళంలో నిర్వహించనున్న సంగతి విదితమే. ఈ నేపథ్యంలో వూషు క్రీడలకు సంబంధించిన గోడ పత్రికతో పాటు క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతిగా అందివ్వనున్న పథకాలను మబుగాంలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ధర్మాన కృష్ణదాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానవాళికి క్రమశిక్షణా మార్గంలో పెట్టేందుకు ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడలకు శ్రీకాకుళం జిల్లా పురిటిగడ్డ అని, ఇక్కడ నుండి పలు క్రీడలలో ఎంతోమంది క్రీడా ప్రతిభావంతులు ఉన్నారని , క్రీడలు నేర్చుకోవడం వలన మానసిక ఉల్లాసం, మనోస్థైర్యం, ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. జిల్లాలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం ఆనందదాయకమని ఆయన కొనియాడారు.

రాష్ట్ర పోటీలకు వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారుల వసతుల ఏర్పాట్లపై ఆరా తీసిన ఆయన క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని, తద్వారా జిల్లాకు మంచి పేరు తెచ్చేటట్లు వ్యవహరించాలని నిర్వాహకులను కోరారు.

# పుట్టిన రోజు నాడు ప్రజా సేవకులకు పురస్కారాలు

## ఘనంగా గా అభిమానుల నడుమ జీవీఎల్ జన్మదీన వేడుకలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు పుట్టిన రోజు వేడుకలు గురువారం ఆంధ్రాయూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ సాగరిక హాల్లో అభిమానుల, కార్యకర్తల సందడి మధ్య ఘనంగా నిర్వహించారు. పార్టీలకతీతంగా పలువురు ప్రముఖులు హాజరై జీవీఎల్ కు పుష్పగుచ్చాలు,పూల దండలు, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. వేద పండితులు వేద మంత్రాలతో జీవీఎల్ కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సమాజంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వాకర్స్ అసోసియేషన్ రాంజీ, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూటికుప్పల సూర్యారావు,ఆర్ట్ అఫ్ లివింగ్ శంకర నారాయణ,విశాఖ సమాచారం దినపత్రిక అధినేత సూరంపూడి వీరభద్రరావు, తూర్పుకాపు నాయకుడు గొర్లె శ్రీనివాస్ నాయుడు,మత్స్యకార నాయకుడు జానకి రామ్,స్టీల్ ప్లాంట్ కార్మిక నాయకులు ప్రసాద్,శ్రీనివాస్,కాపు సంఘం నాయకుడు రామజోగి, బీసీ సంఘం నాయకుడు,గాయత్రీ స్కూల్ అధినేత కొణతాల శ్రీనివాస్, పద్మశాలి నాయకులురాజా రావు, డాక్టర్ కళ్యాణి, ఆంధ్రాయూనివర్సిటీ కార్మిక సంఘం నేత డాక్టర్ గొట్టుబోయిన రవికుమార్,యాదవ సంఘం నాయకుడు కోన గురువయ్య,మాజీ సైనికుడు చంద్ర శేఖర్,చిరుధాన్యాల వ్యాపారి పద్మ, ఆంధ్ర ప్రదేశ్ శిష్ట కరణ సంఘం అధ్యక్షులు పోలుమహంతి ఉమామేశ్వరరావు ,తదితరులను మాజీ శాసన సభ్యుడు విష్ణు కుమార్ రాజు తో కలిసి జీవీఎల్ నరసింహారావు ఘనంగా సత్కరించి జ్ఞాపికలు బహుకరించారు. సమాజ సేవలో వారు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ వేడుకలో అతని ధర్మపత్ని పేద వారికి బట్టలు పంపిణీ చేశారు.

ఈ వేడుకల్లో విశాఖ బీజేపీ అధ్యక్షుడు రవీంద్ర రెడ్డి,కరణం రెడ్డి నరసింగ రావు,ఎస్వీఎస్ ప్రకాష్ రెడ్డి,రామ్ కుమార్,రూపకుల రవికుమార్,నిర్మాత కంచర్ల ఆచ్యుత రావు పార్టీల కతీతంగా వందలాది ప్రముఖులు,వేలాదిగా అభిమానులు హాజరై జీవీఎల్ ను అభినందనలతో ముంచెత్తారు. రక్త దానం చేసి కొంత మంది వారి అభిమానాన్ని చాటుకున్నారు. పలువురు అభిమానులు గజమాలతో సత్కరించి జ్ఞాపికలు బహూకరించి విశాఖ అభివృద్ధికి జీవీఎల్ నరసింహారావు చేస్తున్న కృషి ఎనలేనిదని కొనియాడారు.



## జర్మనీలో 34 వేల మంది భారతీయ విద్యార్థులు

### గీతంలో జర్మనీ కాన్సులేట్ జనరల్ మిచెల్లా కుచ్‌లర్



సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** జర్మనీలో ఉన్నత విద్యాభ్యాసానికి వస్తున్న భారతీయ విద్యార్థుల సంఖ్య క్రమేపి పెరుగుతోందని తాజా గణాంకాల ప్రకారం 34 వేల మంది భారతీయ విద్యార్థులు జర్మనీ విశ్వవిద్యాలయాలలో వివిధ కోర్సులు అభ్యసిస్తున్నారని, చైనా తరువాత అత్యధిక సంఖ్యలో ఉన్నది భారతీయ విద్యార్థులే అని జర్మనీ కాన్సులేట్ జనరల్ మిచెల్లా కుచ్‌లర్ వెల్లడించారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని గురువారం సందర్శించిన అమె వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం ఇతర అధికారులతో సమావేశం అయ్యారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. భారత్ జర్మనీ దేశాల మద్య సుదీర్ఘకాలం నుంచి బలమైన సంబంధాలు ఉన్నాయని ముఖ్యంగా ప్రభుత్వాల మద్య సాంకేతిక రంగంలో ద్వైపాక్షిక ఒప్పందాలు, పరస్పర సహకారం కొనసాగుతున్నాయని తెలిపారు. జర్మనీ విశ్వవిద్యాలయాల నుంచి ప్రొఫెసర్‌లు భారతీయ విశ్వవిద్యాలయాలను సందర్శించడం బోధన, పరిశోధనలలో పాలు పంచుకోవడం జరుగుతోందన్నారు. జర్మనీలో విద్యాభ్యాసం చేయడానికి ముందుకు వచ్చేవారు కొద్దిపాటి జర్మన్ భాషను తెలుసుకొని ఉండటం స్థానికంగా నివశించడానికి ఉపయోగ పడుతుందన్నారు.

జర్మనీలో ఉన్నత విద్య పూర్తి చేశాక స్థానికంగా ఉద్యోగ ప్రయత్నం చేయడానికి 18 నెలల గడువు ఇస్తామన్నారు. భారతీయ విద్యార్థులకు అందించే స్కాలర్‌షిప్ వివరాల కోసం తమ వెబ్‌సైట్ చూడవచ్చునన్నారు. కార్యక్రమంలో గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ అధికారులు డాక్టర్ ఉమాదేవి, శ్రీరామ్, అదర్ కెరీర్ ఆప్షన్స్ డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ బి.రవికాంత్ తదితరులు పాల్గొని విద్యార్థులకు దిశనిర్ధేశం చేశారు. జర్మన్ కాన్సులేట్ చెన్నై కార్యాలయం అధికారులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ, గీతం ప్రోవైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ జయశంకర్‌వారియర్, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, రీసెర్చి విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ రాజాపప్పు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం



గాజువాక (విజయభాను న్యూస్ ) : కణితి రోడ్ పై జంక్షన్ వద్ద గురువారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. టూ వీలర్పై వెళ్తున్న పూతి మహేష్ (25)ను లారీ ఢీకొనడంతో ఆ యువకుడు మరణించినట్లు గుర్తించారు. గాజువాక పోలీస్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటన పై అందిన ప్రాథమిక సమాచారం మేరకు.. అతి వేగం ప్రమాదానికి కారణమని నిర్ధారించారు. సమాచారం అందుకున్న గాజువాక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

## ఘనంగా మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 37వ వర్ధంతి




గాజువాక (విజయభాను న్యూస్): భారతదేశ మాజీ ఉప ప్రధాని భారత రాజ్యాంగ రచన సభ్యులు మాజీ రక్షణ శాఖ మంత్రి కీర్తిశేషులు బాబు జగ్జీవన్ రామ్ గారి 37 వర్ధంతి సందర్భంగా గాజువాక నియోజకవర్గం ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ఆయన ఈ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని గుర్తు చేసుకుంటూ పలువురు టిడిపి ముఖ్య నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు పులి వెంకటరమణారెడ్డి, చెరుకూరు నాగేశ్వరరావు, పెద్దాడ సోమినాయుడు. టీడీపీ వార్డ్ అధ్యక్షులు పాల్తేటి పెంటయ్య, అలమండ రాజు,రట్టి వాసు. కొల్లి నాగేశ్వరరావు, కర్రి దసేన్ద్ర నాయకులు తమరి శివప్రసాద్ పరిటాల శ్రీనివాస్, స్వర్ణ పూడి రాంబాయి,రెడ్డి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు యాత్రను జయప్రదం చేయండి: మాజీ మంత్రి కోండ్రు



రాజాం : మాజీ మంత్రి రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో ఈ నెల ఏడవ తేదీ శుక్రవారం ఉదయం రాజాం లో భవిష్యత్తు గ్యారంటీ చైతన్య రథం బస్సు యాత్ర ప్రారంభం కానున్న సందర్భంగా బస్సు యాత్రను జయప్రదం చేయాలని రాజాం నియోజకవర్గం నాయకులకు మహిళలకు తెలుగుదేశం పార్టీ శ్రేణులకు అభిమానులకు కోండ్రు పిలుపునిచ్చారు.వైసీపీ ప్రభుత్వం నిరంకుశత్వ వైఖరిని నిరసిస్తూ వైసీపీ ప్రభుత్వం వైఫాల్యాలపై ప్రసంగించనున్నామని అన్నారు.చంద్రబాబు రూపకల్పన చేసిన భవిష్యత్తు కు గ్యారంటీ మినీ మ్యాని ఫెస్టోతో పేద మధ్యతరగతి మహిళలు ప్రజలు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తమ అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రం మరో ముప్పై ఏళ్ళు వెనక్కువెల్లిందన్నారు.గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు రోడ్లు అస్తవ్యస్తం అయ్యాయన్నారు.పదిలక్షల కోట్లకు పైగా అప్పుల ఊబిలో ముంచిన సీఎం జగన్ మోహన్ రెడ్డికి కి రాబోయే రోజుల్లో ప్రజలు గట్టిగా బుద్ది చెపుతారన్నారు.వైసీపీ ప్రభుత్వం పాలనలో నిరుద్యోగ యువతీ యువకులు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దుయ్యబట్టారు.జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర తో రాష్ట్రానికి రాబోయే రోజుల్లో ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు.శుక్రవారం చేపట్టే భవిష్యత్తు గ్యారంటీ చైతన్య రథం బస్సుయాత్ర రూట్ మ్యాప్

వివరాలు ఉదయం 10గంటలకు రాజాం టౌన్ బొబ్బిలి రోడ్డులో గల శ్రీపోలిపల్లి పైడితల్లి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలతో ప్రారంభం అయి 10:30 గంటలకి నాయకులతో కలిసి ప్రజా సమస్యల పై సమావేశం కార్యక్రమం బొబ్బిలి రోడ్ ఎయిడెడ్ పాఠశాల ఆవరణలో నిరహిస్తారు.మధ్యాహ్నం12గంటలకి రాజాం టౌన్ లో ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి సందర్శిన,12:20 కు పాలకొండ రోడ్డు లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తారు,అనంతరం రాజాం లో గుంతలమయం అయిన పాలకొండ రోడ్డు ను ఉద్దేశించి వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించనున్నారు.

# యువతకు రాజకీయ భవిష్యత్తు కల్పించిన

## మహోన్నత వ్యక్తి మొకర నారాయణ



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : ఎంతోమంది యువతకు రాజకీయంగా ఆరంగేట్రం చేయించి రాజకీయ భవిష్యత్తు కల్పించిన మహోన్నత వ్యక్తి మొకర నారాయణరావు అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు అన్నారు. మొకర నారాయణ రావు వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న నారాయణరావు విగ్రహానికి భీమిలి జోన్ 3వ వార్డు టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం నుండి పార్టీలో క్రియాశీల సభ్యుడిగా ఉంటూ ఎంతోమందికి రాజకీయ ఓనమాలు నేర్పించిన రాజకీయ దురందురుడు మొకర నారాయణ రావు అని కొని యాడారు. పార్టీ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా పార్టీ అభివృద్ధి కోసం వెన్నంటి ఉండే వారని, ఏ కార్యకర్తకు ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుగా భుజం తట్టే వ్యక్తి నారాయణరావు అని చెప్పారు..ఈ కార్యక్రమంలో 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్రకుమార్, నాయ కులు పెంటపల్లి యోగీశ్వర రావు, కనకల అప్పలనాయుడు, సంకురుభుక్త జోగారావు, కొక్కిరి అప్పన్న, గండిబోయిన పోలిరాజు, అప్పి కొండ నూకరాజు, కృష్ణారావు మాస్టర్, వాసు పల్లి వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# నాగ వంశీయులు ఆధ్వర్యంలో మొకర నారాయణ వర్ధంతి

భీమునిపట్నం : విజయభాను న్యూస్ భీమిలి ఆరు వీధుల్లో ఉన్న నాగవంశీయుల కుల పెద్దలు, కుటుంబసభ్యులు ఆధ్వర్యంలో. మొకర నారాయణ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాగవంశ అధ్యక్షుడు గాడు అప్పల నాయుడు మాట్లాడుతూ,,, మొకర నారాయణ రావు కులమతాలకు అతీతంగా,రాజకీయ పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకొని అందరి మదిలో సుస్థిర స్ధానం సంపాదిం చుకున్న మహావ్యక్తి అనీ చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా నాగవంశీయుల అభ్యున్నతికి కృషి చేసారని. టీడీపీ లో ఉంటూ పార్టీ అభ్యున్నతికి కృషి చేసారనీ, అంతే కాకుండా వ్యవసాయ కమిటీ చైర్మన్,ఉడా డైరెక్టర్ తదితర ఎన్నో పదవులు నిర్వహించారనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో ...

నాగవంశీయుల కుల పెద్దలు కంటు భుక్త ముత్యాలరావు, గాడు సన్యాసి నాయుడు, లచ్చుభుగత ఆది నారాయణ, సంకురు భుక్త జోగారావు, కనకల అప్పల నాయుడు, కంటుభుక్త రామా నాయుడు,,గాడు శ్రీను, కంటుభుక్త శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# 23న గవర ఉత్తమ విద్యార్థిని, విద్యార్థుల అభినందన సభ-2023

## కేంద్ర గౌరీ గవర సేవా సంఘం అధ్యక్షులు బుద్ధ శివాజీ వెల్లడి



అక్కయ్యపాలెం, విజయభాను న్యూస్ : విశాఖ దక్షిణం విద్యారంగంలో వివిధ కోర్సుల్లో అత్యంత ప్రతిభ కనబరిచి అధికంగా మార్కులు సాధించిన గవర విద్యార్థిని, విద్యార్థులకు ఈ నెల 23న కంచరపాలెం రైల్వే ఆశీర్వాద కళ్యాణ మండపంలో "ఉత్తమ విద్యార్థిని, విద్యార్థుల అభినందన సభ-2023" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విశాఖలోని కేంద్ర గౌరీ గవర సేవా సంఘం అధ్యక్షులు బుద్ధ శివాజీ తెలియజేశారు. గురువారం

తాటి చెట్లపాలెం సంఘ కార్యాలయంలో సంఘ కార్యవర్గ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను ఆయన వెల్లడించారు. ఇటీవల తమ సంఘ కార్యవర్గ సమావేశములో తీసుకున్న తీర్మానములలో ముఖ్యంగా గవర జాతీయులైన విద్యార్థినీ, విద్యార్థులకు విద్యలో ప్రోత్సాహించే నిమిత్తం ఉత్తమ విద్యార్థినీ, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు యిచ్చి సత్కరించుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. ఉత్తమ విద్యార్థినీ విద్యార్థుల ఈ బహుమతి ప్రోత్సాహక పథకములో ఇంగ్లీషు, తెలుగు మీడియంలో చదువుకున్న 10వ తరగతి, ఇంటర్ సెకండ్ ఇయర్ అన్ని గ్రూపుల వారికి, పాలిటెక్నిక్ -2023 ఎంట్రన్స్, ఏపీ సెట్-2023 ఇంజనీరింగ్ మెడికల్, ఐఐటి-2023, గేట్-2023, ఐసిఈటి, ఈసిఈటి, ఏఐఈఈఈ, ఏయూ సెట్, లా సెట్, ఏపీఆర్జేసీ, పీజీ సెట్, పీహెచ్డీ, నీట్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంక్ వచ్చిన వారికి ఈ పథకం అర్హత కల్పించినట్లు తెలిపారు. పరీక్షల్లో ర్యాంకులు సాధించిన ఉత్తమ విద్యార్థినీ, విద్యార్థులను గవర జాతీయులలో వివిధ రంగాలలో ప్రముఖులచే సంఘ సభ్యులు తల్లితండ్రులు సమక్షంలో ఈ నెల 23 ఆదివారం ఉదయం గం? 10:00 ల నుంచి ఐదు గంటల వరకు నిర్వహించే అభినందన సభలో నగదు బహుమతి, జ్ఞాపిక , మెరిట్ సర్టిఫికెట్ తో పాటు సత్కరించబడునని తెలిపారు. గవర విద్యార్థిని విద్యార్థులు అవార్డు కోసం ఈ నెల 15లోగా వారి దరఖాస్తులను విశాఖ రైల్వే న్యూ కాలనీ తాటి చెట్ల పాలెం కేంద్ర గౌరీ గవర సేవా సంఘం కార్యాలయంలో అందించాలని కోరారు. గవర జాతీయులలో విద్యాభివృద్ధికి, ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణతకు విద్యార్థులకు సంఘపరంగా ప్రోత్సాహం అందిస్తూ కృషి చేస్తున్నామని తెలిపారు. గౌరీ సంఘ ప్రధాన కార్యదర్శి ఆడారి లచ్చ అప్పారావు మాట్లా డుతూ గవర జాతి అభ్యున్నతి కోసం వారి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ కోసం సంఘం కృషి చేస్తుందన్నారు. గవర జాతీయుల కోసం గ్రామస్థాయిలో వైద్య ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దువ్వాడలో ఒక వృద్ధాశ్రమం నెలకొల్పినట్లు తెలిపారు. పేదలకు వివాహాలు తీసుకోవడానికి కళ్యాణ మండపాలను తక్కువ ధరకు అందిస్తు న్నామని తెలిపారు. విద్యారంగంలో కూడా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు విద్యార్థిని విద్యార్థులకు ఆర్థిక సహాయం, చదువులకు ప్రోత్సాహం అందిస్తున్నా మన్నారు. ఇంటర్మీడియట్ ఏ గ్రూపైన పాసైన పేద జాతీయ విధ్యార్థినీ, విధ్యార్థులకు 3 సంవత్సరములు డిగ్రీ పూర్తిగా ఉచితంగా చదివించుటకు సంఘం నిర్ణయించిందన్నారు. ఈ సమావేశంలో సంఘ కోశాధికారి కొణతాల వరాహ కోటి శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు పెంటకోట సంజీవ్ రావు నాయుడు, మల్ల శంకర్రావు, పీల ప్రసాద్ శరగడం సత్యనారాయణ, వేగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పెంపుడు కుక్కలకు ఉచిత రాబిస్ టీకాలు



పరవాడ, విజయభాను న్యూస్ : గురువారం 'ప్రపంచ జూనోసిస్ డే" సందర్భంగా పరవాడ మండలం లంకెలపాలెం మరియు పరవాడలో పెంపుడు కుక్కలకు మరియు పెంపుడు జంతువులకు ఉచిత రాబీస్ టీకాలు వేయడంతో పాటు వాటి యజమానులకు జూనోటిక్ వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగింది.జూనోటిక్ వ్యాధులు అనగా జంతువుల నుండి మనుషలకు సంక్రమించే వ్యాధులు.ఈ వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే క్రమం తప్పకుండా రేబీస్ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని,పెంపుడు జంతువులను చిన్న పిల్లలకు బాగా దగ్గిరగా ఉండి ముద్దులు పెట్టడం,తాకడం లాంటివి చెయ్యకూడదని పరవాడ పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా.రామకృష్ణ కీర్తి విన్నవించారు.ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డా.రామకృష్ణ కీర్తి, డాక్టర్ అశ్విని ప్రపుల్ల,డా.సురేష్ కుమార్,డా. మౌళిక మరియు పశు వైద్య సిబ్బంది శ్రీనివాస్,కృష్ణ,బాలాజీ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# బస్సు యాత్రని జయప్రదం చేయండి



శాసపు రమేష్ కుమార్

రాజాం (విజయభాను న్యూస్) : తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపుమేరకు రాజాం నియోజకవర్గం లో శుక్రవారం " భవిష్యత్ కు భరోసా పేరుతో నిర్వహించే బస్సు యాత్రలో నియోజకవర్గ ప్రజలంతా పాల్గొని జయప్రదం చెయ్యాలని ఆ పార్టీ రాజాం టౌన్ ప్రధాన కార్యదర్శి శాసపు రమేష్ కుమార్ గురువారం పిలుపునిచ్చారు. రాజాం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్, మాజీమంత్రి కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమం లో విజయనగరం పార్లమెంటరీ స్థాయి నాయకులు తో పాటు రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొని, బస్సులో రాజాం మీదుగా సంతకవిటి, రేగిడి, వంగర మండలాలు తిరుగుతూ ప్రజల అభిమానాన్ని చూరగొంటారని తెలిపారు. అలాగే ఇటీవల పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రజల భవిష్యత్ కు భరోసా పేరుతో వినూత్నమైన పధకాలు పెట్టనున్నామని ప్రకటించడం, వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత ఆయా నియోజకవర్గ ఇంచార్జ్ లకు ఇవ్వడంతో, ఈ యాత్ర ద్వారా పథకాలను ప్రజలకు వివరిస్తారని తెలిపారు.

# వివాహితుడు అదృశ్యం

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : తగరపువలస కు చెందిన వివాహితుడు అదృశ్యం అయినట్లు ఫిర్యాదు అందినట్లు భీమిలి పోలీసులు తెలిపారు. భీమిలి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ హరీష్ ఇచ్చిన వివరాలిలా ఉన్నాయి. తగరపువలస లో గ్యాస్ స్టౌవ్ లు రిఫేర్ చేస్తు జీవనం సాగిస్తున్న సల్ల శామ్యూల్ ( 25) ఈ నెల 2 వ తేదీ సాయంత్రం 5 గంటలకు తన స్నేహితుడిని కలిసి వస్తానని చెప్పి బైక్ పై ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. అయితే ఆయన బార్య బంధువులు ఇళ్ళల్లో కూడా అడిగింది. అయినా శామ్యూల్ ఆచూకీ తెలియక పోవడంతో భీమిలి పోలీసు స్టేషన్ లోఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

# కుంగ్ఫూ లో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థికి ఘన సన్మానం...



అన్నవరం/శంఖవరం (విజయభాను న్యూస్) : ఇటీవల కెఎల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కుంగ్ఫూ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన శంఖవరం గ్రామానికి చెందిన మేడిశెట్టి.వెంకటరమణ ను మరియు గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థికి శిక్షణ ఇచ్చిన మాష్టారు వెంకటేష్ లను లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మెన్ పర్వత.జానకి రాజబాబు దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పంచాది. సునీత,లయన్స్ క్లబ్ సభ్యులు డొంకాడ. గిరి, మార్నీ డి.సత్య అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# నాతవరం హాస్టల్ లో మహిళా వార్డెన్ నే ఉంచాలి

## మండల పరిషత్ అధ్యక్షులు సాగిన లక్ష్మణమూర్తి, ఎంపిటిసి ప్రభావతి



నర్సీపట్నం, విజయభాను న్యూస్ :నాతవరం మండల కేంద్రంలో గర్ల్స్ హాస్టల్ కి శాశ్వత ప్రాతిపదికన వసతి గృహ సంక్షేమ అధికారిని మహిళా అధికారిని ని మాత్రమే నియమిం చాలని ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి అన్నారు బాబు జగజీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా హాస్టల్లో ఉన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి చెక్క ప్రభావతి ఉపసర్పంచ్ కరక అప్పలరాజు, జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు యమ్ అప్పలరాజు, సీనియర్ వైసీపీ నాయకులు నూకరాజు, దళిత సంఘం నాయకులు చెక్కా జోగిరాజు, ప్రైమరీ పాఠశాల ఉపాద్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లా అధికారులు ఈ విషయం పై ద్రుష్టి సారించాలని కోరారు.

# మూడో రోజుకు చేరుకున్న గంగవరం పోర్ట్ కార్మికుల నిరవధిక దీక్షలు

## మూడో రోజుకు చేరుకున్న గంగవరం పోర్ట్ కార్మికుల నిరవధిక దీక్షలు



గాజువాక (విజయభాను న్యూస్ ): కనీస వేతనాల అమలుకై అదానీ గంగవరం పోర్టు కార్మికులు చేపట్టిన నిరవధిక నిరసన దీక్షలు గురువారం నాటికి మూడో రోజుకు చేరుకున్నాయి. గంగవరం పోర్టు యాజమాన్యం, కార్మికుల సమస్యల పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా గంగవరం పోర్టు వర్కర్స్ యూనియన్, నిర్వాసిత సంఘాల ఆధ్వర్యంలో ఈ దీక్షలు కొనసాగుతున్నాయి. సీపీఐ నియోజక వర్గనాయకులు ఆనంద్, దుర్గారావు దీక్షలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

# చెత్తను ప్రతీరోజు తొలగించాలని జెడ్‌సి కు వినతి



గాజువాక (విజయభాను న్యూస్) : అపార్ట్మెంట్ వద్ద పేరుకు పోయిన చెత్తను తొలగించాలని 71వ వార్డ్ తోకాడ ప్రాంతం సమైక్య అపార్ట్మెంట్ ప్లాట్ యజ మానులు గురువారం జీవీఎంసీ గాజువాక జోన్ -5కార్యాలయం ఎదుట ప్ల కార్డులతో ధర్నా నిర్వ హించారు. అనంతరం జీవీఎంసీ జోనల్ కమిషనర్కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అపార్ట్మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు, యజమానులు మాట్లాడుతూ జీవీఎంసీ 71వ వార్డ్ తోకాడ ప్రాంతంలో సమైక్య అపార్టెంట్ ప్లాట్ ఓనర్స్ అయిన తాము ప్రతి ఏడాది ఇంటి పన్నురూపంలో 6లక్షల రూపాయలు పన్ను చెల్లిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సంవత్సరం 15% పన్నుపెంచుతుంది,ఆర్ధిక పరిస్థితి వల్ల భారమై నపటికీ నగరం అభివృద్ధి ద్రుష్టిలో వుంచుకొని తాము పన్నులను ముందస్తుగా చెల్లించి నగర అభివృద్ధికి సహకరిస్తున్నామని అయిన మా ప్రాంతంలో ఏ విధమైన మౌలిక సదుపాయాలు (రోడ్లు, వీధిలైట్లు, కాలువలు, మురుగు నీరు, పొలూషన్ నియంత్రణ) కల్పించడం లేదని ఆందోళన వ్యక్తం చేసారు. గత కొంత కాలంగా చెత్త పన్ను కట్టడం లేదు అని చెత్త ను తొలగించడం లేదు. పరిసరాలు అంతా దుర్గంధం వేసి తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. వార్వనివాస్ సంఘం తరపున హై కోర్టు లో కేసు విచారణ లో వుంది, తాము ఆ సంఘం సభులుగా ఉన్నామని, హై కోర్టు ఆదేశాలు కోసం ఎదురు చూస్తున్నట్లు అధికారులకు తెలియజేసమన్నారు. అధికారులు నివాస ప్రాంతంలోకి వచ్చి బెదిరించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఈ చర్యలను మేము వత్తిరేకిస్తు ధర్నా చేస్తున్నామని తెలిపారు. తక్షణమే అధికారులు సమస్యను పరిష్కరించి, చెత్త ను రెగులర్ గా తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో సమైక్య అపార్ట్మెంట్ ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం వెంకటేశ్వరావు, కార్యదర్శి ఏ తవిటయ్య , ఫ్లాట్ ఓనర్స్ పాల్గొన్నారు.



# గురు శిష్యుల కలయికతో కేడర్లో ఉత్సాహం...

## - ఎమ్మెల్యే కన్నబాబుకు గజమాలతో ఘనంగా సత్కరించిన కోటిపల్లి

## - జనాభిమానం తో ఉప్పొంగిన ఇంద్రపాలెం



కాకినాడ రూరల్, విజయభాను న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మక తీసుకుని ప్రజా సమస్యల కోసం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వ హించడం జరుగుతుంది. అందులో భాగంగానే ఇంద్ర పాలెం రెండవ సచివాలయం పరిధిలో ఏఎంసీ చైర్మన్ గీసాల శ్రీను ఆధ్వర్యంలో మాజీ మంత్రి కాకినాడ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే కురసాల కన్నబాబు పర్యటించడం జరిగింది ఉప్పొంగిన జన అభిమానులతో మారు మోగింది. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా డీలర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ కోటిపల్లి శ్రీను వెంకట్ నగర్ స్వామి నగర్ శివాలయం వద్ద గజమాలతో నుదుటల కుంకుమ బొట్టు పెట్టి మంగళ హారతులతో ఎమ్మెల్యే కన్నబాబును స్వాగతించి సత్కరించడం జరిగింది. గురు శిష్యుల కలయిక కేడర్లో కొత్త ఉత్సాహాన్ని నెలకొల్పింది. అనంతరం ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజలకు మదింత చేరువులో సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం ఎంతో ప్రతిఫలాన్ని సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ విద్యా విభాగం మండల అధ్యక్షుడు గీసాల వీరబాబు, రాష్ట్ర శెట్టిబలిజ డైరెక్టర్ అనుసూరి ప్రభాకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పలివెల శ్రీను, వైఎస్ఆర్సిపి నాయకులు తోటకూర శ్రీను, వలవల వెంకటేశ్వరరావు, అజీజ్, రవి కిరణ్, చాంద్ బాషా, కోటిపల్లి సతీష్, నల్లం వీర వేణి,చీమకుర్తి కిషోర్,కార్యదర్శి భవిరిశెట్టి సత్యనారాయణ, సచివాలయ ఉద్యోగులు, వాలంటరీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఏడాది పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలను వేయించాలి



భీమునిపట్నం, రూరల్, విజయభాను న్యూస్ : ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా భీమిలి పశువైద్య శాలలో 179 పెంపుడు కుక్కలకు ఉచిత రేబిస్ వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు అసిస్టెంట్ డైరెక్టర్ డా. బి.వెంకట రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేబిస్ వ్యాధి పిచ్చి కుక్క కరవడం వలన వచ్చే అతి భయంకర వ్యాధి అనీ అన్నారు. ఈ వ్యాధి కలుగజేసే వైరస్ పిచ్చి కుక్క చొంగతో కరిచేటప్పుడు శరీరంలోకి ప్రవేశించి వ్యాధి కలుగజేస్తుందనీ అన్నారు. కుక్క కరిచిన వెంటనే గాయాలను సబ్బునీటితో శుభ్రంగా కడిగి వెంటనే డాక్టర్ ను సంప్రదించి యాంటీ రాబిస్ టీకాలనీ కోర్సు ప్రకారం చేయించుకోవాలనీ తెలిపారు. అంతేకాకుండా పెంపుడు కుక్కలకు వ్యాధులు రాకుండా ప్రతీ ఏడాది రేబిస్ టీకాలను వేయించాలనీ అన్నారు. ఈ టీకాలు 6 నుంచి 15 వతేదీ వరకు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పశువైద్య శాలలో ఉచితంగా వేస్తారనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కె.శ్రీనివాస్, కె.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# అనీల్ నీరుకొండ దంత వైద్య కళాశాలలో కంపెనీ ప్రాంగణ ఎంపికలు



భీమునిపట్నం : విజయభాను న్యూస్ : తగరపువలస దగ్గర ఉన్న సంగివలస అనీల్ నీరుకొండ దంత వైద్య కళాశాల లో ముంబై కి చెందిన ఐకెఎస్ హెల్త్ కంపెనీ ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు ఎల్. వంశీకృష్ణా రెడ్డి తెలిపారు. ఇందులో మొత్తం 48 మంది హాజరు కాగా 26 మంది విద్యార్థులు ఎంపికయ్యారనీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దంత వైద్యులుకు అనేక రంగాలలో అవకాశాలు ఉన్నాయనీ,విద్యార్థులుకు ఉన్న ఆసక్తి బట్టి ఆయా రంగాలలో ప్రోత్సహించడం మా బాధ్యత అనీ చెప్పారు.

ఇలాంటి ప్రాంగణ ఎంపికలు ఇక ముందు కూడా నిర్వహిస్తామనీ అన్నారు. ఎంపికైన విద్యార్థులును అనీల్ నీరుకొండ ఎడ్యుకేషనల్ సొసైటీ సిఈఓ నిరంజన్ కుమార్ అభినందించారు.

# మహిళను హత్య చేసిన కేసులో నిందితుడికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష



**పాయకరావుపేట, విజయభాను న్యూస్ :** క్షణికావేశంలో మహిళను అతి కిరాతకంగా నిందితుడు రావాడ ఏసు హత్య చేసిన వ్యక్తికి యావ జ్జీవ కారాగార శిక్ష విధిస్తూ నగరంలోని 12వ అదనపు న్యాయమూర్తి మంగళవారం తీర్పు ర్ చెప్పారు. జైలు శిక్షతో పాటు రూ.5000 జరిమానా చెల్లించాలని, లేని పక్షంలో అదనంగా మూడు నెలలు సాధారణ జైలు శిక్ష అనుభవించాలని న్యాయ మూర్తి పేర్కొన్నారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.దేవానందరావు, పాయక రావుపేట పోలీసులు వేర్వేరుగా తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పాయక రావుపేట ఇందిరా కాలనీకి చెందిన బొల్లం రాజ్యలక్ష్మి భర్తను విడిచిపెట్టి ఇద్దరు పిల్లలతో కలిసి తల్లి వద్ద ఉంటోంది. ఇదే క్రమంలో ఇంటి పక్కనే ఉన్న రావాడ ఏసుతో వివాహేతర సంబంధం పెట్టు కొని లింగాల తోటకాలనీలో సహ జీవనం చేస్తోంది. 5 రావాడ ఏసు వృత్తిరిత్యా తాపీమేస్త్రి. 2015 అక్టోబ గ్లో నిందితుని భార్య పురిటికి తన పుట్టింటికి వెళ్లింది. ఆ సమయంలో రాజ్యలక్ష్మి ఏసు ఇం ట్లో ఉంది. ఈ క్రమంలో వారిద్దరి నడుమ గొడవ జరగడంతో కోపోద్రిక్తుడైన ఏసు 2015 అక్టోబరు 1వ తేదీన అర్ధరాత్రి సమయంలో రాజ్యలక్ష్మిని ఇంటి పక్కనే ఉన్న పనస చెట్టుకు ఆనించి గొంతు నులిమి హత్య చేశాడు. రాజ్యలక్ష్మి చనిపోయిందని ఆమె తల్లికి సమాచారం ఇవ్వడంతో ఆమె వచ్చి తన కుమార్తె మరణంపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు పాయకరావుపేట పోలీసులు హత్య కేసుగా నమోదు చేశారు.

విచారణలో ఇది హత్య అని రుజువై, ఈ దారుణానికి ఒడిగట్టింది రావాడ ఏసుగా నిర్ధారణ కావడంతో విశాఖపట్నం 12వ ఏడీజే కోర్టు వారు మంగళవారం నిందితుడికి శిక్ష విధిస్తూ పై విధంగా తీర్పు చెప్పారు. ఈ కేసు దర్యాప్తు చేసిన ఇన్స్పెక్టర్లు కె.వెంకటరావు, జి.రాంబాబు, వాదనలను వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.దేవా నందరావులను జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ అభినందించారు.

# అంగన్వాడీ ధర్నాను విజయవంతం చేయాలి



రాజాం (విజయభాను న్యూస్) : అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత,గ్రాట్యూటీ , పెన్షన్ తదితర సమస్యల పరిష్కారాని కై జూలై 10,11 తేదీలలో విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు అంగన్వాడీల 36 గంటలు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటియూ జిల్లా కార్యదర్శి సీ హెచ్.రామ్మూర్తినాయుడు, రాజాం ప్రాజెక్ట్ అధ్యక్షులు బి.ఉమాకుమారి పిలుపునిచ్చారు. ఈమేరకు ధర్నాకు సంబంధించి పోస్టర్లు గురువారం ఆవిష్కరణ చేస్తూ మాట్లాడారు. ఐసిడిఎస్ లో 30,40 సంవత్సరాలుగా పనిచేస్తున్న అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్, పిఎఫ్, ఇఎస్ఐ, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు వంటివి ఏ ఒక్కటి కల్పించకుండా నిర్దాక్షిణ్యంగా రిటైర్మెంట్ చేస్తున్న పరిస్థితి ఉందని ,ఈ కాలంలో ప్రభుత్వ విధానాల వల్ల పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను అనేక రెట్లు పెరిగాయి. కాని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచలేదనీ అన్నారు. 2017 నుండి టిఎ బిల్లులు ఇవ్వడం లేదనీ, 2022 ఏప్రిల్ 25 అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చెయ్యమని చెప్పిన ఇంత వరకు అమలులేదనీ వీళ్లను తీవ్రంగా దోపిడీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని , మరో పక్క రకరకాల యాప్ లు తెచ్చి తీవ్రమైన పనిభారం పెంచార నీ,అంగన్వాడీలకు తెలంగాణా కన్నా అదనంగా వేతనాలు పెంచుతానన్న ముఖ్యమంత్రిగారి హామి 4 ఏళ్లు దాటిన అమలు చెయ్యలేదనీ దుయ్యబట్టారు.

అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షణ పేరుతో ఫుడ్ కమీషనర్, ఎం.ఎస్.కె, ఎం.ఆర్.ఓ, ఎం.డి.ఓ. రాజకీయ నాయకులు ఇలా అనేక మంది విజిట్ల పేరుతో అంగన్వాడీలను అవమానిస్తూ, వేధింపులకు గురిచేస్తున్నార నీ ఆవేదన వ్యక్తం చేశారు,ఈ సమస్యలు పరిష్కారం కోరుతూ ఈ ధర్నా అవుతుందని అన్నారు. వీటితో పాటు అంగన్వాడీల డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఈ ధర్నా జరుగుతుందని వెల్లడించారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు బి ఉమా కుమారి, రమాదేవి, రమ ,అంకమ్మ, చిన్నమ్మడు ,విజయ్ కుమారి ,సూర్య కళ ,మొదలగు వారు పాల్గొన్నారు

# పండగ వాతారణాన్ని తలపించే జగనన్న సురక్ష

## - గుమ్మకోటసచివాలయంలో 1553 వినతలు.. - గుమ్మకోట సర్పంచ్ పాగి అప్పారావు..



అనంతగిరి, విజయభాను న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో బాగంగా మండలంలో గుమ్మకోట పంచాయతీ కేంద్రంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. గురువారం నాడు సర్పంచ్ పాగి అప్పారావు అధ్యక్షతన జరిగినఈ కార్యక్రమం పండగ వాతావరణాన్ని తలపించింది ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా సచివాలయం సిబ్బందికి,అనంతగిరి మండల తాసిల్దార్ రాంబాయి,వి.ఆర్.ఓ కోటిబాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,సచివాలయం పరిధి ప్రజలకు నేరుగా వారి సమస్య తెలుసుకుని వాటిని పరిష్కారం చేసి ఈ సభలో ప్రజలకు సేవలు అందించాలి.అలాగేఈ సభలో వినతులు తీసుకుని తొందరగా పరిష్కరించి అందించాల్సి ఉంది కనుక ప్రతి ఒక్క సమస్య పరిష్కరించుకోవాలని సర్పంచ్ తెలిపారు. అనంతగిరి ఎమ్పీపి నీళవేణి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం విజవంతం. చేయడం ఆనందంగాఉందని ప్రజలకు సేవచేయడంలో జగనన్న ముందుంటారని జగనన్నకు అందరూ కృతజ్ఞతలు తెలపాలని ఆమె అన్నారు, 1553 వినతులు వచ్చాయని వాటిని పరిష్కరించామని గ్రామ రెవెన్యూ అధికారి కోటిబాబు తెలిపారు. వాటిలో కులం, ఆదాయం, రేషన్ కార్డు,భూమి వ్యవహారాలు, ఆధార్ కార్డులు మార్పులు,వంటివి కార్యదర్శి భేగం సహకారంతో పూర్తి చేశామన్నారు. అలాగే ముఖ్యంగా భూముల రీ సర్వే లో లబ్ధిదారుల సమక్షం లో జరిపించాలని అలాగే ఎంత సర్వే జరిగింది అనే విషయం వెంటనే తెలియజేయాలని రెవెన్యూ అధికారికి తెలిపారు.మండల స్పెషల్ అఫీసర్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలు మీ సమస్య లు తెలిపిన వెంటనే పరిష్కారం చేస్తాము, ప్రజలు సురక్ష సేవాలు వినియోగించు కోవాలని తెలిపారు, అనంతగిరి మండల తాహసిల్దార్ రాం బాయి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం జగనన్న భూ రి సర్వే అందరు వినియోగించుకోవాలిని, ప్రతి రైతు సర్వేలో ఉంటు హద్దులు చూపించు కోవాలిని,అన్నదమ్ములు పట్టాలు భూములు విడదీసుకొనే అవకాశం ఉంది,తల్లి తండ్రులు చనిపోతే కుటుంబ సభ్యులు పేర్లు మీద మారే అవకాశం ఉంద ని ప్రజలు వినియోగించు కోవాల ని తెలిపారు,స్థానిక ఎస్.ఐ కె,రాము మాట్లాడుతూ గిరిజనేతర ప్రాంతం కావడం వల్ల భూములు అమ్మకాలు అనేక జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే ఆధార్ పేమెంటు లో కూడా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్ర్యమానికి ఐసిడిఎస్ పిడి, మండల ప్రత్యేకాధికారి సుర్యలక్ష్మి, తాహశిల్దార్ రాంబాయి, అరకులోయ సిఐ రుద్ర శేఖర్, ఎస్.ఐ కె, రాము, మార్కెట్ యార్డు డైరెక్టర్ కొర్ర సూర్య నారాయణ, మాజీ సర్పంచ్ ల పోరం అధ్యక్షుడు రేగిపోయిన స్వామి, గుమ్మకోట ఎం.పి.టి.సి తవిటి నాయుడు, ఇఒపిఆర్ డి, అర్.ఐ లక్ష్మి కాంత్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.






# జగనన్న సురక్ష కార్యక్రమం పై అవగాహన



పరవాడ (విజయభాను న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బొద్దపు చిన్నారావు ప్రతి ఇంటికి వెళ్ళి సురక్షత సంభందించిన పథకాలు ప్రతియొక్కరు సద్వినియోగం చేసుకోవాలని మరియు పధకాల తాలూకా వివరాలు ప్రజలకు తెలయజేస్తు ప్రతియొక్కరు తమ సమస్యను నమోదు చేసుకోవాలని మరియు ప్రజల యొక్క కష్టనష్టాలు తెలుసుకొని వారికి ఏమేం కావాలో తెలుసుకుని వారికి సరైన దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపసర్పంచ్ మేడశెట్టి వెంకటరమణ, 4వ వార్డు సభ్యులు బొద్దపు అప్పారావు, కంచిపాటి భాస్కరరావు, చిత్తూరు రాజా బాబు, నెల్లి శ్రీనివాసరావు, బొద్దపు అప్పలరాజు, ఈ భోనంగి పంచాయతి సెక్రటరి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

# 'సామజవరగమన'.. ఫుల్ ఎంజాయ్ చేశా

## - అల్లు అర్జున్






'సామజవరగమన' చిత్రబృందంపై అల్లు అర్జున్ ప్రశంసల వర్షం కురిపించారు. తాను ఈ చిత్రాన్ని బాగా ఎంజాయ్ చేసినట్లు చెప్పారు. "సామజవరగమన' టీమ్‌కు కంగ్రాట్స్. చాలాకాలం తర్వాత వచ్చిన పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. చివరి వరకూ ఈ చిత్రాన్ని ఫుల్‌గా ఎంజాయ్ చేశా. రామ్ అబ్బరాజు మంచి కథను రచించడంతో పాటు చక్కగా దీన్ని స్క్రీన్‌పై తెరెకెక్కించారు. శ్రీవిష్ణు విషయంలో ఎంతో సంతోషంగా ఉన్నా. తన నటనతో అతను అదరగొట్టేశాడు. నరేశ్, వెన్నెల కిషోర్, నా మలయాళీ భామ రెబా మోనికా జాన్ ఇతర చిత్రబృందం సినిమాకు ఎంతగానో సపోర్ట్ చేశారు. నిర్మాతలు, సాంకేతిక బృందానికి నా అభినందనలు. ఇది 100శాతం తెలుగు ప్రజలను అలరించే చిత్రం" అని అల్లు అర్జున్ ట్వీట్ చేశారు. దీనిపై చిత్రబృందం ఆనందం వ్యక్తం చేసింది.

"డియర్ బన్నీ.. థ్యాంక్యూ సో మచ్. మీ ట్వీట్ మా టీమ్ అందరిలో ఆనందాన్ని నింపింది. మీరు మాపై కురిపించిన ప్రశంసలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. మా 'సామజవరగమన'పై మీరు చేసిన ట్వీట్ చూశాక.. మేమంతా మీ 'సామజవరగమన' (అల వైకుంఠపురములో' సినిమాలోని పాటను ఉద్దేశిస్తూ)కు డ్యాన్స్ చేస్తున్నాం" - శ్రీవిష్ణు

"మా సినిమా మీకు నచ్చిందని ట్వీట్ చేయడం చూసి నేనెంతో ఆనందించా. బిజీ లైఫ్‌లోనూ టైమ్ తీసుకుని మా చిత్రబృందాన్ని మెచ్చుకున్నందుకు ధన్యవాదాలు. నేను మీకు వీరాభిమానిని. మీతో కలిసి వర్క్ చేసే రోజు కోసం ఎదురుచూస్తున్నా" - రెబా మోనికా జాన్"మీ ట్వీట్ చూసి సంతోషంతో నేను మబ్బుల్లో తేలుతున్నా. చిత్రబృందంలో మీ ట్వీట్ ఎంతో స్ఫూర్తి నింపింది"

- రామ్ అబ్బరాజు

# 'రంగబలి' అందరికీ నచ్చే మంచి ఎంటర్ టైనర్ : హీరో నాగశౌర్య



యంగ్ అండ్ డైనమిక్ హీరో నాగశౌర్య, కొత్త దర్శకుడు పవన్ బాసంశెట్టి దర్శకత్వం వహిస్తున్న కంప్లీట్ ఎంటర్‌టైనర్ 'రంగబలి'తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఎస్ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రంలో యుక్తి తరేజ కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమా టీజర్, థియేట్రికల్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్ వచ్చింది. జూలై 7న విడుదల కానున్న నేపథ్యంలో హీరో నాగశౌర్య విలేకరుల సమావేశంలో 'రంగబలి' విశేషాలని పంచుకున్నారు.

'రంగబలి'పై చాలా కాన్ఫిడెంట్ గా కనిపిస్తున్నారు ?

ఒక మంచి జరుగుతున్నప్పుడు ఆ రోజు మొదలుపెట్టడమే చాలా ఎనర్జీతో పాజిటివ్‌గా ఉంటుంది. అలాగే ఈ సినిమా చూసిన తర్వాత ప్రమోషన్స్ స్టార్ట్ చేస్తానని చెప్పాను. సినిమా చూసిన తర్వాత వచ్చిన నమ్మకంతోనే ఇంత కాన్ఫిడెంట్ గా వున్నాను. ప్రేక్షకులకు సినిమా గురించి ఇంత నమ్మకంగా చెప్పగలుగుతున్నాను. రంగబలి చాలా మంచి సినిమా.

**కొత్త దర్శకుడు పవన్ తో పని చేయడం ఎలా అనిపించింది ?**

దర్శకుడు, నటుడికి స్పేస్ ఇవ్వాలి. ఆ స్పేస్ పవన్ ఇచ్చాడు. ఇది చాలా మంచి సినిమా. ఏ విషయంలో కూడా ఒత్తిడి తీసుకొవద్దని, ఏ సాయం కావాలన్నా చేస్తానని పవన్ కి ముందే చెప్పాను. తను చెప్పింది చెప్పినట్లుగాన తీశాడు. నాకు నా సినిమాల విషయంలో అనుభవం వుంది. ఎక్కడ కరెక్ట్ గా జరుగుతుందో చెప్పలేను కానీ ఎక్కడ తప్పు జరుగుతుందో అర్ధమైపోతుంది.ఆ అనుభవాన్ని, పవన్ విజన్ ని జోడించి అనుకున్నది అనుకున్నట్లుగా చేయగలిగాం.

షూటింగ్ ప్రాసెస్‌లో హెల్త్ ఇష్యూ వలన సెట్స్‌లోకి అంబులెన్స్ వచ్చిందని విన్నాం.. రిస్క్ అనిపించలేదా ?

నేను వచ్చిందే ప్రేక్షకులని మెప్పించడానికి. ఇప్పుడున్న పోటీకి ప్రతి ఒక్కరూ ఎక్స్ టార్డినరిగా యాక్ట్, డ్యాన్స్, యాక్షన్.. అన్నీ చేస్తున్నారు. ఇలాంటి సమయంలో మనమూ ది బెస్ట్ ఇవ్వాలి. ఈ క్రమంలో కొన్ని హెల్త్ ఇష్యూస్ వస్తాయి. ఒకొక్కసారి గాయాలు అవుతాయి. మనం ఎంచుకున్న వత్తిలో ఇవన్నీ భాగమే. కష్టపడితేనే సక్సెస్ వస్తుంది.

మీ నిర్మాణంలో చేసిన సినిమాల ఫలితాలు పట్ల తృప్తిగా వున్నారా?

ఏ ప్రొడక్షన్ హౌస్ లో నైనా పది సినిమాలు హిట్లు పడిన తర్వాత కూడా ఒక సినిమా నిరాశ పరిస్తే దాన్ని రికవర్ చేయడం అంత తేలిక కాదు. సినిమా అంటే పిచ్చి ప్యాషన్‌తో సినిమాలు నిర్మిస్తున్నాం తప్పితే డబ్బులు సంపాదించుకోవాలని కాదు. మాకు సినిమా అంటే పిచ్చి ఇష్టం. మాకు ఇది తప్పితే వేరేది తెలీదు.

**హీరోయిన్ యుక్తి తరేజ గురించి ?**

యుక్తి చాలా మంచి యాక్టర్ అండ్ డ్యాన్సర్. ఇందులో చాలా చక్కగా నటించింది. తను టాలీవుడ్‌లో లీడింగ్ హీరోయిన్ అయ్యే అవకాశాలు వున్నాయి.

**రంగబలి ఎలాంటి సినిమా ?**

మన ఊర్లో మనం తోపు అని అందరికీ తెలుసు. సొంత ఊరు అనే ఫీలింగే వేరు. ఈ సినిమా చూస్తున్నపుడు మళ్ళీ మన రూట్స్ ని టచ్ చేసి వచ్చిన ఫీలింగ్ కలుగుతుంది. మాస్ కమర్షియల్ ఎలిమెంట్స్ వున్న సినిమా ఇది.

రంగబలి కథ రంగా గారి జీవితానికి స్ఫూర్తిగా ఉంటుందా ?

లేదండీ. రంగా గారికి దీనికి సంబంధం లేదు. సినిమా చూసిన తర్వాత రంగబలి అంటే ఏమిటనేది తెలుస్తుంది. ఈ కథకి ఆ టైటిల్ యాప్ట్.

నటనతో పాటు రచన, నిర్మాణం ప్రయత్నించారు. దర్శకత్వం చేయాలని ఉందా ?

లేదండీ. ప్రస్తుతానికి ఆ ఆలోచన లేదు.

కథల జడ్జిమెంట్ విషయంలో ఎలాంటి కసరత్తు చేస్తారు ?

ఎవరి కథని జడ్జ్ చేయలేమని నా అభిప్రాయం. నిజానికి మనం జడ్జ్ చేయాల్సింది డైరెక్టర్ ని. తను ఎలా తీయగలడు అనేది చూడాలి. ఒక సీక్వెన్స్ ని ఎలా తీస్తావని అడిగినప్పుడు వాళ్ళు చెప్పే సమాధానం బట్టి కొంత జడ్జిమెంట్ లోకి రావచ్చు.

రంగబలి మ్యూజిక్ గురించి

పవన్ చాలా మంచి మ్యూజిక్ ఇచ్చాడు. పాటలు, ఆర్ఆర్ రెండూ అద్భుతంగా ఉంటాయి. థియేటర్ లో చాలా ఎంజారు చేస్తారు.

**కొత్త సినిమాలు గురించి ?**

24వ సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యింది. ఇంకా టైటిల్ పెట్టలేదు. ఈ సినిమా రిలీజ్ తర్వాత రెండో షెడ్యూల్ మొదలుపెడతాం.

# విడుదల తేదీని లాక్ చేసిన 'స్లమ్ డాగ్ హస్బెండ్'




ఎఆర్ శ్రీధర్ దర్శకత్వంలో సంజయ్ రావు ఒక సినిమాని ప్రాకటించిన సంగతి అందరికి తెలిసిందే. ఈ చిత్రానికి మూవీ మేకర్స్ 'స్లమ్ డాగ్ హస్బెండ్' అనే టైటిల్ ని ఖరారు చేసారు. తాజాగా మూవీ టీమ్ సోషల్ మీడియాలో ఈ చిత్రం జూలై 21, 2023న థియేటర్లలో విడుదల కానున్నట్లు ప్రకటించింది.

డిఫరెంట్ కామెడీ ఎంటర్‌టైనర్ ట్రాక్ లో రానున్న ఈ సినిమాలో సంజయ్ రావు సరసన ప్రణవి మానుకొండ జోడిగా నటిస్తుంది. ఈ సినిమాలో బ్రహ్మాజీ, సునీల్, సప్తగిరి, రఘు కారుమంచి, యాదమ్మ రాజు తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు.

భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి సంగీతం అందించారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న స్లమ్ డాగ్ హస్బెండ్ చిత్రాన్ని మైక్ మూవీస్ బ్యానర్‌పై అప్పిరెడ్డి మరియు ెంకట్ అన్నపరెడ్డి నిర్మించారు.

# సినీ ప్రియులకు గుడ్ న్యూస్..

# 'బ్రో' అప్‌డేట్ ఇచ్చిన సాయిధరమ్ తేజ్



స్టార్ హీరో పవన్ కల్యాణ్ తన మేనల్లుడు సాయిధరమ్ తేజ్ తో కలిసి నటించిన సినిమా 'బ్రో' సముద్రఖని దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం కోసం మెగా అభిమానులు ఎదురుచూస్తున్నారు. తాజాగా సాయిధరమ్ తేజ్ ఈ చిత్రంపై ఓ అప్‌డేట్ ఇచ్చారు. ఇటీవల ఓ పాట షూటింగ్ కోసం చిత్రబృందం ఆస్ట్రేలియా వెళ్లిన విషయం తెలిసిందే. దానికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. తాజాగా 'బ్రో'పై సాయిధరమ్ తేజ్ ఓ కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఈ చిత్ర షూటింగ్ మొత్తం పూర్తయినట్లు తెలిపారు. "ఆస్ట్రేలియాలో బ్రో ఆఖరి షెడ్యూల్ పూర్తయింది. అందమైన లోకేషన్స్‌లో చిత్రీకరణ జరపడం చాలా సంతోషాన్నిచ్చింది. సినిమా కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు" అని సోషల్ మీడియాలో వెల్లడించారు. ఈ సందర్భంగా చిత్రబృందంతో కలిసి దిగిన ఫొటోను ఆయన ఇన్‌స్టాలో పంచుకున్నారు. ఈ సినిమాలో పవన్ కల్యాణ్ మరోసారి దేవుడి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. తమిళంలో సూపర్ హిట్‌గా నిలిచిన 'వినోదాయ సిద్ధం'కి రీమేక్‌గా, ఫాంటసీ, ఆధ్యాత్మిక అంశాల మేళవింపుగా 'బ్రో' రూపొం దింది. కథా నాయికలుగా కేతికాశర్మ, ప్రియా ప్రకాశ్ వారియర్ నటించిన ఈ సినిమా జులై 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా విడుదల చేసిన ఈ చిత్ర టీజర్‌కు విశేష స్పందన లభించింది. తమన్ సంగీతం అందించిన ఈ మూవీలో రోహిణి, సముద్రఖని, రాజేశ్వరి నాయర్, రాజా, తనికెళ్ల భరణి, వెన్నెల కిశోర్, సుబ్బరాజు, పృథ్వీరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

# బంగ్లాకు ఆఫ్ఘన్ ఝలక్

## తొలి వన్డేలో 17పరుగుల తేడాతో గెలుపు



చిట్టగాంగ్: బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లిన ఆఫ్ఘనిస్తాన్ జట్టు తొలి వన్డేలో ఆతిథ్య జట్టుకు ఝలక్ ఇచ్చింది. బంగ్లాదేశ్‌తో జరిగిన ఏకైక టెస్ట్‌లో 546పరుగుల తేడాతో ఓడిన ఆఫ్ఘన్ జట్టు బుధవారం జరిగిన తొలి వన్డేలో బంగ్లాదేశ్‌పై 17 పరుగుల తేడాతో గెలిచింది. బంగ్లాదేశ్ నిర్దేశించిన 170పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆఫ్ఘన్ జట్టు 21.4ఓవర్లలో 2వికెట్ల నష్టానికి 83పరుగులు చేసిన అనంతరం వర్షం కారణంగా అర్ధాంతరంగా నిలిచిపోయింది. దీంతో డక్-వర్త్-లూయిస్ పద్ధతిపై ఆఫ్ఘన్ జట్టు గెలిచింది. బంగ్లా జట్టులో హిండోరు(51), లింటన్ దాస్(26) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. ఫారూఖీకి మూడు, ముజీబ్, రషీద్‌కు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో ఆఫ్ఘన్ ఓపెనర్లు గుర్బాజ్(22), జద్రాన్(41నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఫారూఖీకి లభించగా.. మూడు వన్డేల సిరీస్‌లో ఆఫ్ఘన్ జట్టు 1-0 ఆధిక్యతలో ఉంది. రెండో వన్డే శనివారం(8న) జరగనుంది.

# విండీస్ క్రికెట్ పతనానికి కారకులు ఎవరు?



బ్యాటర్లను వణికించే బౌలర్లు.. ప్రత్యర్థులను హడలెత్తించే బ్యాటర్లు ఆ జట్టు సొంతం.. క్లైవ్ లాయిడ్, సర్ గ్యారీ ఫీల్డ్ సోబెర్స్, వివియన్ రిచర్డ్స్, గార్డన్ గ్రీనిడ్జ్, డెస్మండ్ హేన్స్, రిచీ రిచర్డ్‌సన్, ఆంబ్రోస్, కోట్నీవాల్ష్, మాల్కం మార్షల్, మైఖెల్ హెూల్డింగ్స్.. వీరి పేర్లను వింటేనే ప్రత్యర్థులు భయపడేవారు. నేటితరం క్రికెట్ అభిమానులు వారి ఆటను చూసి ఉండకపోవచ్చు. అయితే, కపిల్ సేనపై వచ్చిన '83' సినిమాలో విండీస్ ఆటగాళ్లు బ్యాటింగ్‌కు వచ్చేటప్పటి సీన్లు గుర్తున్నాయి కదా.. వారు క్రీజ్‌లోకి వస్తుంటేనే అభిమానులు, ఆటగాళ్లు భయపడే సన్నివేశాల వలే వాస్తవ పరిస్థితి ఉండేది. ఇవాళ ఎవరు విరుచుకుపడతారు.. ఎవరిని కుప్పకూలుస్తారనే చర్చ సాగేది. అలాంటి భీకర ఆటగాళ్ల వారసత్వాన్ని బ్రయన్ లారా, శివ్‌నారయణ్ చందర్‌పాల్, క్రిస్ గేల్, డ్వేన్ బ్రావో, కీరన్ పొలార్డ్, రస్సెల్ కొన్నాళ్లు కొనసాగించారు. ఆ తర్వాత క్రమంగా విండీస్ వెలుగులు మసకబారాయి. రెండు వన్డే ప్రపంచకప్‌లు, రెండు టీ20 ప్రపంచకప్‌లను సొంతం చేసుకున్న ఘన చరిత్ర విండీస్‌కుంది. అయితే.. ఈ సారి వన్డే ప్రపంచ కప్ అర్హత కూడా సాధించలేని దుస్థితికి దిగజారింది. ఇంతటి ఘోర పరిస్థితి రావడానికి ప్రధాన కారణం మాత్రం ఆ బోర్డు పెద్దలు వ్యవహరించిన తీరేనన్న విమర్శలున్నాయి. కొన్నాళ్లుగా సీనియర్ ఆటగాళ్లను పక్కన పెట్టేసి మరీ కఠినంగా వ్యవహరించింది. లీగ్ క్రికెట్‌కు అలవాటుపడిన వారిని జాతీయ జట్టుకు ఆడేలా ప్రోత్సహించడంలో ఘోరంగా విఫలమైంది. ఆర్థిక భద్రతను ఇవ్వలేకపోతున్న బోర్డుపై బాహాటంగానే వ్యతిరేకతను ప్రదర్శించే స్థాయికి ఆటగాళ్లు వెళ్లారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. విండీస్ పతనానికి ప్రధాన కారణాల్లో ఇవి కూడా ఉంటాయి.. ఒక్కసారి 2015లోకి వెళ్తే.. విండీస్ మాజీ ఆల్‌రౌండర్ డ్వేన్ బ్రావో తమ క్రికెట్ బోర్డు తీరుపై విమర్శలు గుప్పించాడు. క్రికెట్ వ్యవహారాల్లో రాజకీయ జోక్యం పెరిగిందని, ఆటను నాశనం చేసేలా బోర్డు పెద్దలు ప్రవర్తిస్తున్నారని ఆరోపించాడు. మైదానాల్లో సరైన వసతులు కల్పించడంలేదని, ఆటగాళ్లు-బోర్డుకు మధ్య సంబంధాలు పడిపోయాయని పేర్కొన్నాడు.

# ఆశయం కోసం బతికిన వ్యక్తి ఎన్.టి రామారావు

## - ఎన్‌టిఆర్ సింహగాయత్రం పుస్తకావిష్కరణ

## - ముఖ్య అతిథిగా హాజరైన నందమూరి లక్ష్మీపార్వతి



ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ఆశయంకోసం బతికిన వ్యక్తిగా మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి రామారావు నిలుస్తారని తెలుగు అకాడమి చైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి అన్నారు. గురువారం ఏయూ గాంధీ అధ్యయన కేంద్రంలో నిర్వహించిన ఎన్‌టిఆర్ సింహగాయత్రం పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ జీవితాన్ని వివరిస్తూ పుస్తకాన్ని రచించిన డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్, డి.వి.ఎస్ శర్మలను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ గాంధీజీ ఆలోచనలు, తత్వాన్ని ఎన్.టి రామారావు ఇష్టపడేవారన్నారు. కష్టం నుంచి ఎదగడానికి ఎన్‌టిఆర్ జీవితం నిదర్శనమన్నారు. ప్రస్తుత తరం యువతకు గాంధీజీ గురించి విస్తృతంగా వివరించాల్సిన అవసరం ఉందన్నారు. గాంధీ అధ్యయన కేంద్రం సంచాల కులు ఆచార్య కె.సీతా మాణిక్యం మాట్లాడుతూ గాంధీజీ తత్వాన్ని యువతకు చేరువ చేయడానికి నిరంతరం పనిచేస్తున్నామన్నారు.

గాంధీ అధ్యయన కేంద్రం పూర్వ సంచాలకులు ఆచార్య చల్లా రామకృష్ణ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ విద్యార్థిగా డిగ్రీ చదువుతున్న సందర్భంలో గాంధీజీ వేషాన్ని ధరించి అందరి మన్ననలు పొందిన సందర్భాన్ని గుర్తుచేసారు. కార్యక్రమంలో ఆచార్య ఏ.సీతారత్నం, ఎం.వి రాజశేఖర్, లిల్లీ గ్రేస్, యువ శ్రీ తదితరులు ప్రసంగించారు. అనంతరం గాంధీ అధ్యయన కేంద్రం తరపున డాక్టర్ లక్ష్మీ పార్వతిని సత్కరించి జ్ఞాపిక బహూకరించారు.

# జగనన్న కు చెబుదాం కింద వచ్చిన ఆర్జిలను వెంటనే పరిష్కరించాలి




విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** జాబ్ కార్డ్ హోల్డర్లందరికీ 100 రోజుల వేతన ఉపాధిని అందించడానికి తగిన షెల్ఫ్ వర్క్సుఉండేలా చూసుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. యస్ జవహర్ రెడ్డి అన్నారు.

గురువారం ఉదయం సి.ఎస్ క్యాంపు కార్యాలయం నుంచి కార్మిక సమీకరణ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, జాతీయ రహదారుల భూసేకరణ, జగనన్నకు చెబుదాం వంటి అంశాల పురోగతిపై జిల్లాల వారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సి ఎస్ మాట్లాడుతూ వేతన ఉపాధిని కల్పించడంలో పేదలు మరియు వికలాంగులైన వారిపై మరింత దృష్టి పెట్టాలన్నారు. 1 సెప్టెంబర్, 2023 నుండి NREGS లబ్ధిదారులకు ఆధార్ చెల్లింపుల వంతెన వ్యవస్థ (ABPS) ద్వారా అన్ని చెల్లింపులను MoRD తప్పనిసరి చేసిందని, జిల్లాలు బ్యాంకుల సమన్వయంతో PO లాగిన్లు

మరియు ABPSలో 100% సీడింగ్ మరియు ప్రామాణ కరణను నిర్ధారించాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తున్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, ప్రాధాన్యత భవనాల నిర్మాణ పనులు, జాతీయ రహదారుల భూసేకరణ, జగనన్నకు చెబుదాం వంటి పథకాలను ప్రజలకు సంతృప్తి స్థాయిలో లక్ష్యసాధన అందేలా అధికారులు నిబద్ధతతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో నాడు నేడు కింద నిర్వహిస్తున్న పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. జగనన్న కు చెబుదాం కింద వచ్చిన ఆర్జిలను వెంటనే పరిష్కరించి సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా.ఏ. మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కె.యస్ విశ్వనాథన్, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ నానో టెక్నాలజీతో

# జీవన ప్రమాణాల పెంపు

### గీతం వైస్ ఛాన్సలర్ దయానంద సిద్దవట్టం



సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** స్మార్ట్ నానో టెక్నాలజీతో మానవ జీవన ప్రమాణాల పెంచడానికి పరిశోధకులు కృషి చేయాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం పిలుపునిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం మరియు ఖతార్‌లోని ఖతార్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఈ నెల 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్మార్ట్ నానోటెక్నాలజీస్ అంతర్జాతీయ సదస్సును గురువారం ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. పర్యావరణం, వైద్యరంగం, శక్తి ఉత్పాధక రంగాలలో నానోటెక్నాలజీ కీలక పాత్ర పోషించనున్నదని ఆయన పేర్కొన్నారు. సుస్థిర అభివృద్ధికి, సహజ వనురులను పొదుపుగా వినియోగించడానికి నానోటెక్నాలజీ పరిశోధనలు దోహద పడాలన్నారు. గీతం ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ అంతర్ విభాగ పరిశోధనలను ప్రోత్సహించడానికి గీతం ప్రాధాన్యత ఇస్తోందని దీనికోసం కోట్ల రూపాయల వ్యయంతో ప్రయోగశాలలను అభివృద్ధి చేస్తోందన్నారు. పరిశోధనల ఫలితాలు సమాజానికి, మానవ ప్రగతికి ఉపయోగపడాలన్నారు. దక్షణ కొరియా ఇన్హవిశ్వవిద్యాలయం క్రియేటివ్ రీసెర్చి సెంటర్ డైరక్టర్ ప్రొఫెసర్ జోవాన్ కిమ్ మాట్లాడుతూ భారత్ కొరియా దేశాల మధ్య విద్యావేత్తలు సంయుక్త పరిశోధనలకు ముందుకు రావాలని సూచించారు. కొరియాలోని నేషనల్ రీసెర్చి ఫౌండేషన్ భారతీయ పరిశోధకులతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ సందర్భంగా నానోసెల్యులోజ్‌తో తయారయ్యే వివిధ రకాల ఉత్పత్తుల ప్రయోజనాలను ఆయన వివరించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ మాట్లాడుతూ నానోటెక్నాలజీ ప్రపంచ వ్యాప్తంగా నూతన ఆవిష్కరణలకు మార్గం చూపుతోందని దీనిపై పరిశోధకులు దృష్టి సాధించాలన్నారు. గీతం రసాయన శాస్త్ర విభాగం పరిశోధనలను విభాగం అధిపతి ప్రొఫెసర్ బి.శ్రీనివాసరావు వివరించారు. సదస్సు కో కన్వీనర్ ప్రొఫెసర్ అనీమా దధిచి మాట్లాడుతూ ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి 50 మందికి పైగా శాస్త్రవేత్తలు ఈ అంతర్జాతీయ సదస్సుకు హాజరు అయ్యారని పేర్కొన్నారు. సదస్సులో బయోమెటీరియల్స్, సోలార్ సెల్స్, సెమీకండక్టర్ టెక్నాలజీ, హైడ్రోజన్ ప్రొడక్షన్, స్మార్ట్‌నానో సెన్సార్స్, టిస్యూ ఇంజనీరింగ్, త్రిడి మరియు 4డి ప్రింటింగ్, హైటెక్ డివైజస్, ఇనార్గానిక్ మరియు సాఫ్ట్‌మెటీరియల్స్ తదితర అంశాలపై నిపుణుల ప్రసంగాలు ఉంటాయని తెలిపారు.

కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేదవతి, ఖతార్ విశ్వవిద్యాలయం పరిశోధకులు మరియు సదస్సు కన్వీనర్‌లు డాక్టర్ ఎస్.కిషోర్‌కుమార్, డాక్టర్ దీపలక్ష్మీపొన్నమ్మ, మలేషియాకు చెందిన మారాటెక్నాలజీ విశ్వవిద్యాలయం పరిశోధకులు డాక్టర్ మహ్మద్ ముజామీర్ మహత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే పరిపాలన

## విశాఖ ఉత్తర నియోజకవర్గం 44 వార్డులో జగనన్న సురక్ష క్యాంపు



ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ ఆర్.జి.వి కృష్ణ, డిప్యూటీ తహసల్దార్ త్రినాధరావు, ఎపిడి పద్మావతి, ఎఇ రమణమ్మ, విఆర్ఓ నాగేశ్వర రావు, 44వార్డు ప్రజా ప్రతినిధులు , ఇతర ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా క్యాంపు కార్యక్రమంలో భాగంగా ఈ రోజున విశాఖ ఉత్తర నియోజకవర్గం 44వార్డు షాదీఖానా కళ్యాణ మండపంలో క్యాంపు జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని లబ్ధిదారులకు సంబందిత సర్టిఫికెట్లు అందజేశారు. సుమారు 11 రకాల సర్టిఫికెట్లను ఏ విధమైన ఖర్చు లేకుండా నేరుగా ఇంటికి అందించే కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.



# సత్యదేవుడ్ని దర్శించుకున్న పుట్టిగే మఠ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సుగుణేంద్ర తీర్ధ స్వామీజీ

అన్నవరం : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారిని ఉడిపి పుట్టిగే మఠ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సుగుణేంద్ర తీర్ధ స్వామీజీ తన శిష్యునితో శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేయగా ఆలయ అధికారులు శ్రీ స్వామివారి శేష వస్త్రమును,శ్రీ స్వామివారి ప్రసాదమును అందజేశారు.



# ఇకో-వైజాగ్ కాన్సెప్ట్ పై చిత్రలేఖన పోటీలు

### జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఇకో-వైజాగ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులలో పర్యావరణం పై అవగాహన కొరకు చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరుగుతుందని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులలో పర్యావరణం పై సృజనాత్మకను పెంపొందించడంలో భాగంగా ఇకో-వైజాగ్ కాన్సెప్ట్ పై చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ కాంటెస్ట్ ను రేంజర్ ఫోర్స్ అనే స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తుందని, జులై 7వ తేదీన విశాఖ నగర పరిధిలో ఉన్న 592 ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇకో-వైజాగ్ కాన్సెప్ట్ పై చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇకో-వైజాగ్ లో గల ఇకో క్లీన్, ఇకో గ్రీన్, ఇకో బ్లూ, ఇకో జీరో ప్లాస్టిక్, ఇకో జీరో పొల్యూషన్ అనే ఐదు కాన్సెప్ట్ లలో ఏదేని ఒక కాన్సెప్ట్ ను థీమ్ గా విద్యార్థులు తీసుకోవచ్చున్నారు. 3వ తరగతి నుండి 6వ తరగతి వరకు జూనియర్ కేటగిరీ, 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉన్న విద్యార్థులను సీనియర్ కేటగిరీ గాను పరిగణిస్తూ ఈ పోటీలు నిర్వహించబడతాయని, కాగా 7వ తేదీన నగర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాల పరిధిలోనే ఈ పోటీలు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి పాఠశాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వబడతాయని పేర్కొన్నారు. పోటీల అనంతరం ఆ చిత్రలేఖనాలతో ఆర్ట్ ఎక్సిబిషన్ సైతం నిర్వహించబడుతుందని తెలియజేశారు.

# మేయర్ల సదస్సుకు విశాఖ ప్రథమ పౌరురాలు

### అహ్మదాబాద్ బయల్దేరిన మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** జీ-20 సదస్సులో భాగంగా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈ నెల 6 నుంచి మూడ్రోజుల పాటు మేయర్ల సదస్సు (యూ-20 మేయరల్ సమ్మిట్ సెషన్) జరగనుంది. ఈ సదస్సులో పాల్గొనేందుకు విశాఖ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి గురువారం బయల్దేరారు. తొలి రోజు స్వాగత సదస్సు, వివిధ కార్యక్రమాలుంటాయని, ఈ సదస్సులో జాతీయ, అంతర్జాతీయ దేశాలకు చెందిన పలువురు మేయర్లు పాల్గొంటారని మేయర్ కార్యాలయ వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి. రెండో రోజు 7న శుక్రవారం పర్యావరణ పరిరక్షణకు తాము చేపడుతున్న వివిధ కార్యక్రమాల్ని డెలిగేట్స్ వివరిస్తారు. అర్బన్ డెవలెప్‌మెంట్ పరిధిలో మహిళలు, యువత, పిల్లల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలతో పాటు సిటీ టూర్ ఉంటుంది. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలూ ఉంటాయి. 8న శనివారం యూ-20 ట్రీ ప్లాంటేషన్, రౌండ్ టేబుల్ సమావేశాలు కూడా ఉంటాయని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు. అందువల్ల ఈ నెల 9వ తేదీ వరకు మేయర్ విశాఖలో అందుబాట్లో కూడా ఉండరన్నారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com